

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నెల్లూరు

: fb.com/vaartha Digital

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-2-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 26 పేజీలు: 10+4 వెల: 6.50


శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన రాష్ట్ర ప్రభుత్వం

2లో



బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో కరచాలనం చేస్తున్న ప్రధాని మోడీ, నెతన్యాహు

## ఉగ్రవాదంపై పోరులో

# ఇజ్రాయెల్‌కు బాసట

## హమాస్ దాడి అత్యంత హేయం

### ముంబయి దాడులు కూడా అటువంటివే

### ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోడీ

### గాజా శాంతి చర్చలకు మద్దతు- మోడీ గొప్ప స్నేహితుడు: నెతన్యాహు

**జెరూసలెం, ఫిబ్రవరి 25:** ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రెండేళ్లక్రితం జరిగిన హమాస్‌దాడి అత్యంత అమానవీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నెస్సెట్‌లో కీలకప్రసంగం చేసిన మోడీ ఇజ్రాయెల్, భారత్‌లమధ్య ప్రాచీనకాలం నాటి సంబంధాలు పెనవేసుకుని ఉన్నాయని అన్నారు. హమాస్‌దాడిలో ప్రాణాలు పోయిన పౌరులందరికీ భారత్ తరపున ప్రగాఢ సంతాపసానుభూతి తెలియజేసేందుకు మాటలు చాలవని ఇలాంటి అమా నవీయమైన ఉగ్రదాడి అక్టోబరులో జరిగిందని, మీ బాధలు మాకు తెలుసునని,ఆ >>2

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

## పెద్దదోర్నాల వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణకు శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు

### లక్షలాది ఎకరాలకు సాగునీరు లక్ష్యం

### రూ.456 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం

### రైతుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న సిఎం



బుధవారం వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు. పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. వెలుగొండ ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పనులు నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమంలో రైతులతో ముఖ్యమంత్రి ఇంట్రాక్షన్ అయ్యారు. అధికారులు సైతం వెలుగొండ ప్రాజెక్టు పట్ల శ్రద్ధ వహించి పనులు చేస్తున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పలు పర్యాయాలు వెలిగొండ ప్రాజెక్టు సందర్శించి అధికారులను, కాంట్రాక్టు సంస్థలను అప్రమత్తం చేశారు. వెలుగొండ పనులుకూడా వేగవంతంగా సాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు వెలుగొండప్రాజెక్టు పురోగతిని ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు.

**ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన అధికారులు, ప్రజా ప్రతినిధులు:** వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ ఎస్.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ దంపతులు తదితరులు ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలికాప్టర్లో 1.32గంటలకు ఫీడర్ కెనాల్ వద్దకు చేరు కోగానే రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, >>2



బుధవారం మార్కాపురంలో బహిరంగసభలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

సూపర్ సిక్స్ సూపర్ హిట్: సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఒంగోలు:** మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాను. ఈ ఏడాది జూలైలోనే వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మార్కాపురం పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. పశ్చిమ ప్రాంత కరువు కాటకాలను సమూలంగా పారద్రోలాలని సంకల్పంతో 1996 మార్చి 5వ తేదీన వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేయడం ద్వారానే తమ ప్రభుత్వ హయాంలో 80 శాతం పూర్తి పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా వ్యవస్థలన్నీ నాశనమైపోయాయన్నారు. ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం కేవలం 500 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసి పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేసి పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్టును జూలైలోపు పూర్తి చేసి కృష్ణచలాలతో పశ్చిమ ప్రాంత ప్రజల జాతకాలు మారుస్తామన్నారు. పెండింగ్ పనులకు, నిర్వాసితుల కాలనీ నిర్మాణానికి మరో రెండువేల కోట్ల రూపాయలు అవసరమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రాజెక్టు కుశంకుస్థాపన చేసిన తానే పూర్తి చేసి పశ్చిమ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తానన్నారు. మార్కాపురం జిల్లాలో జల జీవన మిషన్ ద్వారా రూ.1300 కోట్ల ఖర్చు పెట్టి నల్లమల సాగర్ ద్వారాఇంటింటికి తాగునీరు అందించే >>2

## పోక్సో కేసు: నిందితునికి


# నాలుగేళ్ల జైలు

**శింగనమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అనంతపురంజిల్లా శింగనమల మండలం చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన ముత్యాల సంపత్ (29) ఓ మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం 4 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.4,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. అదేవిధంగా బాధితురాలికి రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**కేసు వివరాలు :** 2020 జూన్ 01 తేదీ ఉదయం సుమారు 8గంటల సమయంలో ముత్యాల సంపత్ అనే యువకుడు ఓ 15 సంవత్సరాల మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా నీళ్లు అడగడం పేరుతో ఇంట్లోకి ప్రవేశించాడు. బాలిక నీళ్లు తీసుకురావడానికి లోపలికి వెళ్లిన సమయంలో నిందితుడు తలుపులు మూసి, గడియ పెట్టి ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక అరవడానికి ప్రయత్నించగా, నోరు మూసి చంపుతానని బెదిరించాడు. అనంతరం బాలిక అతని నుండి తప్పించుకుని బయటకు వచ్చి జరిగిన విషయాన్ని తన పిన్నమ్మకు తెలిపింది. వారి తల్లి దండ్రులు కూలి పనుల నుండి ఇంటికి చేరుకున్న తర్వాత అదే రోజు శింగనమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. >>2

## లండన్‌లో పెద్దాపురం

# విద్యార్థి మృతి



### బిల్డింగ్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకొన్న యువకుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఎంబీఏ విద్యాభ్యాసం చేసేందుకు లండన్ కి వెళ్ళిన ఆంధ్ర విద్యార్థి మంటల్లో చిక్కుకొని మృతి చెందిన విషాదసంఘటన బుధవారం చోటు చేసుకుంది. పెద్దాపురం కొండయ్య పేటకు చెందిన ఎంబీఏ చదువుతున్న అభిషేక్ (26) ఆకస్మిక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మూడు సంవత్సరాల క్రితం ఉన్నత విద్య అభ్యసించేందుకు అభిషేక్ లండన్ వెళ్ళాడు. తాను నివాసం ఉంటున్న బిల్డింగ్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు అలుముకోవడంతో ఆ మంటల్లో చిక్కుకుని మృతి చెందాడు. అతనితోపాటు అదే అపార్ట్‌మెంట్లో నివాసముంటున్న వేరొక యువకుడు మంటల నుంచి ప్రాణాలతో >>2

## గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులను

# 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

### ఉత్తర్వులు తక్షణం అమలు చేయాలని హైకోర్టు ఆదేశం

### కోర్టుకు హాజరైన సిఎస్ విజయానంద్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బుధవారం హాజరయ్యారు. గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టులలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ హైకోర్టుకు హాజరయ్యారు. నేడు చీఫ్ సెక్రటరీను కోర్టు ముందు హాజరు కావాలని ధర్మాసనం నిన్న ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయలేదని భావిస్తున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తాము ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టుల గురించి వివరణ కోరుతూ పిటిషన్ ఫైల్ చేశామని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు చెప్పారు. చట్టంలో ఫోకల్, నాన్ ఫోకల్ పోస్టులు అనే వివరణ లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. డిక్షనరీ నిర్వచనం ప్రకారం చేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలు అమలు చేస్తారా? లేదా? చెప్పాలని చీఫ్ సెక్రటరీను హైకోర్టు ప్రశ్నించింది. ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పాలని హైకోర్టు స్పష్టం చేసింది. రీజనబుల్ టైమ్ లో అమలు చేస్తామని సీఎస్ విజయానంద్ సమాధానమిచ్చారు. ప్రభుత్వం 15 రోజులు సమయం అడిగింది. రెండు రోజులు సమయం కూడా ఇవ్వలేమని ధర్మాసనం చెప్పింది. రేపటిలోగా అమలు చేసి కోర్టుకు నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రేపటిలోగా అమలు చేస్తే కోర్టుకు రావాల్సిన అవసరం లేదని ధర్మాసనం చెప్పింది. అమలు చేయకపోతే కోర్టుకు రావాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ లో జరిగిన అక్రమాలపై దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. 27/2018నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు జరిగాయని హైకోర్టులో ఈ ఏడాది ఫిబ్రవరి 11న రిట్ అప్పీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు అక్రమాలపై దర్యాప్తునకు ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృ త్వంలో సిట్ ఏర్పాటు చేశారు. మరో సభ్యుడిగా ఎస్పీ కె.చక్రవర్తి నియమితులయ్యారు. దర్యాప్తునకు సంబంధించి సిట్‌కు అన్ని అధికారాలు అప్పగించారు. సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి అధికారం ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సమగ్రంగా దర్యాప్తు చేసి ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్1జవాబుపత్రాల మూల్యాంకనంలో >>2

## హెరిటేజ్‌కు, వీఎస్ఆర్ ఏవియేషన్‌కు

# సంబంధం లేదు



### అజిత్ పవార్ ఎక్కిన విమానంతో మాకు సంబంధం ఏముంటుంది?: మంత్రి లోకేష్

**విజయవాడ.ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** హెరిటేజ్‌కు వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎటువంటి సంబంధం లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. బాబాయిని చంపేసి తమ చేతిలో కత్తి పెట్టినట్లే వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైఎస్సార్సీపీ చేస్తున్న ఆరోపణలు కూడా అలాంటివేనని అన్నారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ చేసిన మంత్రి లోకేశ్ వైఎస్సార్సీపీ ఆరోపణలపై మాట్లాడారు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ అని గుర్తుచేశారు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో వీఎస్ఆర్ ఏవియేషన్, హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద ఫైనాన్స్ తీసుకుందని లోకేశ్ వెల్లడించారు. ఆ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని, అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని, అది యాక్సిడెంట్‌కు గురి అవుతుందని కలగన్నామా అని లోకేశ్ ప్రశ్నించారు. తాము ఏమన్నా జ్యోతిష్యులమా అని నిలదీశారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తాను ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం చెబుతామని లోకేశ్ తేల్చిచెప్పారు. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు తమకు అందిస్తానని మీడియాతో అన్నారు. చిల్లర దొంగలను పట్టుకొని గజ దొంగలను వదిలేస్తున్నారని బొత్స చేసిన వ్యాఖ్యలపై జగన్ గజదొంగ అని బొత్స చెబుతున్నారా >>2

## రాష్ట్రంలో గ్రూప్-1

# అధికారుల బదలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** హైకోర్టు ఆదేశాలతో రాష్టంలో 26 మంది గ్రూప్ 1 అధికారులను జీఏడీకి అటాచ్ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెసింది. హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం 26 మంది అధికారులను జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో వివిధ జిల్లాల్లో పరిపాలనలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఆదేశాలతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముగ్గురు ఆర్డీవోలు బదిలీ అయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు హెడ్ క్వార్టర్స్‌కు బదిలీపై వెళ్లానున్నారు. >>2

## పిఎసిఎస్ ఉద్యోగుల

# జీతాలు 20%పెంపు

**విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులకు 20% మేర జీతాల పెంపునకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రాట్యుటీ రూ.2లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచనుంది. ప్రతి ఉద్యోగికి రూ.5 లక్షల కవరేజీతో కూడిన సమగ్ర గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు పీఏసీఎస్ సంఘాల నేతలు ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో పీఏసీఎస్ సంఘాల నేతలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఆర్‌సీఎస్ అహ్మద్‌బాబు, >>2

## రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో

# ఆధునిక గోడౌన్ల నిర్మాణం

### గ్రామీణ వ్యవసాయానికి నూతన శకం: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.504 కోట్ల భారీ పెట్టుబడితో ఆధునిక గోడౌన్లు నిర్మిస్తున్నట్లు అసెంబ్లీలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (ఎఐఎఫ్) కింద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్)ను బహుళార్థ సాధక సౌకర్య కేంద్రాలు (ఎంపిఎఫ్సీ) లుగా అభివృద్ధి చేసే కార్యక్రమంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమగ్రంగా సమాధానం ఇచ్చారు. జూన్ 2020లో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, రైతు భరోసా కేంద్రం (ఆర్ఎస్కె) స్థాయిలో నిల్వ. ఆరబెట్టే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విశాఖపట్నం జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా గోడౌన్లు, డ్రైయింగ్ యార్డుల నిర్మాణం జరుగుతోందని, మొత్తం రూ.504.42 కోట్ల వ్యయంతో ఈ పథకం అమలవుతోందని పేర్కొన్నారు. నాబార్డ్ ద్వారా రీఫైనాన్స్ సదుపాయం కల్పించబడుతుందని, పిఎసిఎస్ లకు 4 శాతం వడ్డీపై 3 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని, 90 శాతం రుణం. 10 శాతం మార్జిన్ మనీ విధానంలో ప్రాజెక్టులు అమలవుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మార్జిన్ మనీ కింద రూ.50.4 కోట్లు మంజూరు చేసి అందులో రూ.20 కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని, 33 సంవత్సరాల పాటు ఏడాదికి రూ.1 నామమాత్రపు అద్దెకు ప్రభుత్వ భూమి లీజుకు ఇస్తున్నట్లు, రిజిస్ట్రేషన్ ఫీజు మరియు స్టాంపు డ్యూటీ మినహాయింపు కల్పించినట్లు చెప్పారు. ఈపథకం కింద రుణాలకు ప్రభుత్వ హామీ ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 1005 ఎంపిఎఫ్సీ గోడౌన్ల పనులు ప్రారంభమై, 717 గోడౌన్లు ,అనుబంధ డ్రైయింగ్ యార్డులు పూర్తయ్యాయని, 572 గిడ్డంగుల్లో 1111 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి తేమ మీటర్లు, తూనిక బ్యాలెన్స్‌లు, డెస్క్‌టాప్‌లు సరఫరా చేసినట్లు తెలిపారు. 232 పిఎసిఎస్ లలోని 462 అసేయింగ్ కేంద్రాలకు అవసరమైన ల్యాబ్


బుధవారం వెలుగొండ ప్రాజెక్టు వద్ద రైతులు అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సువరం గండి వీరారెడ్డితో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# 'వెలుగొండ'తో సాగుకు జిలుగు

>> కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొం డపాలెం, దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిలు గూడూరి ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మీ, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జల వనరుల శాఖ ఉన్నతాధికారులు తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కల శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అక్కడ నుండి ఫీడర్ కెనాల్‌లోకి నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెలుగొండ ప్రాజెక్టులో జరుగుతున్న టన్నెల్ పనులు, ఫీడర్ కెనాల్ ఆధునీకరణ పనుల గురించి వివరించారు. ఫీడర్ కెనాల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడుచుకుంటూ కెనాల్ రిటైలింగ్ వాల్ పనులను పరిశీలించారు. రోజుకు ఎంత దూరం కాలువ వాల్ పనులు జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అదే క్రమంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల నాణ్యత గురించి ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫీడర్ కాలువలో రైతులతో పాటు నడుచుకుంటూ రైతులు అమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(పెద్దోడు), సురవరంగండి వీరారెడ్డిలతో మాట్లాడారు. బొమ్మలాపురం గండిచెరువు కింద 4500 ఎకరాల ఆయకట్టు ఉందని, గతంలో 1500 అడుగులు బోరు వేసిన నీరు ఉండేది కాదని, ఇప్పుడు 150 అడుగులకే నీరు పడుతున్నాయని, మిరప, అరటి, బొప్పాయి పంటలు పండిస్తున్నామని వివరించారు. వెలుగొండ ప్రాజెక్టు నమూనాను పరిశీలించారు. గిద్దలూరు, పోరుమామిళ్లకు వెళ్లే నీటి వివరాలను ఎస్పీ అబుతాలిం ముఖ్యమంత్రికి వివరించారు. కంభం, బేస్తవారిపేట, గిద్దలూరు, కొమరోలు మీదుగా కడప జిల్లాలోకి కృష్ణ జలాలు వెళ్తాయని అధికారులు తెలిపారు. నల్లమలలోని గుండ్ల బ్రహ్మేశ్వరం ప్రాజెక్టు గురించి కూడా సీఎం అధికారులతో చర్చించారు.


వెలుగొండప్రాజెక్టు వద్ద పనులు జరుగుతున్న దృశ్యం

# రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తే తాట తీస్తా

>> బాధ్యత తీసుకుంటామన్నారు. ఫ్లోరైడ్ పీడిత ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.మార్కాపురం జిల్లా ఇచ్చాం.వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తాం, మార్కాపురం జిల్లాను.. ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దు కామన్నారు మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్య కూడా ఉందనీ. గత పాలకులు వివాదాలతో భూ కబ్జాలకు పాల్పడ్డారని, అటువంటి సంఘటనలో పునరావతం కాకుండా రి సర్వే చేపట్టామన్నారు. రైతుల రికార్డులను తారుమారు చేస్తే సంబంధిత అధికారులను తాటతీస్తామన్నారు. వివాదం లేకుండా ల్యాండ్ రికార్డుల ప్రక్షాళన చేస్తున్నామని ఇప్పుడు సర్వే చేయించి రాజముద్రతో పాస్ పుస్తకాలు రికార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు అత్యంత భద్రంగా తయారు చేస్తున్నామన్నారు సర్వే రాళ్లపై కూడా గత పాలకులు ఫోటోలు వేసుకున్నారు. తప్పుడు రికార్డులు చేస్తే ఎవరిని ఉపేక్షి ంచం రూ.50 కోట్లతో మార్కాపురం జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు ప్రజల జీవన ప్రమాణాలు పెంచటంతో పాటు మెరుగైన పాలన కూటమి ప్రభుత్వం అందిస్తుం దన్నారు.రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయనీ. యువత మన దగ్గరే ఉద్యోగాలు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం రాష్ట్ర చరిత్ర మార్చాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, వరద జలాలు సముద్రంలోకి వృధాగా పోకుండా భూగర్భజలాలు పెంచుతున్నానన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి నిత్యావసర వస్తువులు ఇచ్చేలా చర్యలు చర్యలు తీసుకుంటున్నామని,చెత్త నుంచి సంపద సృష్టిస్తూ అన్నీ సద్వినియోగం చేసుకునే పరిస్థితి రావాలన్నారు... 10 లక్షల పేద కుటుంబాలను ఆదుకునేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రసాయనాలతో తయారు చేసిన కల్తీ నెయ్యితో నైవేద్యం పెట్టారు.. కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి విక్రయించారు. .. ఏ సంబంధం లేని హెరిటేజ్ పై ఇప్పుడు నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, దామచర్ల జనార్ధన్ రావు, బి .ఎన్ విజయ్ కుమార్, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, పలువురు జిల్లా అధికారులు ,నాయకులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


బుధవారం మార్కాపురంలో జరిగిన బహిరంగసభకు హాజరైన ప్రజానీకం

# ఉగ్రవాదంపై పోరులో ఇజ్రాయెల్‌కు బాసట

>> బాధల్లో భాగం పంచుకుంటామని ప్రధానిమోడీ అన్నారు. అమాయక పౌరులను హత్యచేయడాన్ని ఈ వ్యవస్థ కూడా సమర్థిం చబోదని ఉగ్రవాదాన్ని ఏ సంస్థ ఏదేశంకూడా సమర్థించబోదని స్పష్టంచేసారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ ఇజ్రాయెల్‌వైపే నిలు స్తుందని, సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. గాజా శాంతి కార్యా చరణ రెండుదేశాలమధ్య సామరస్య వాతావరణానికి బాటలు వేస్తుందని, ఈప్రాంతంలోని అన్నివర్గాలకు శాంతి నెలకొనాలన్న ఆకాంక్షను నెరవేరుస్తుందన్నారు. అయితే అదేమీ అంత సులువైన మార్గం కాదని, సవాళ్లతోకూడుకుని ఉన్నదని, అయితేభారత్ ఇజ్రా యెల్‌వైపే నిలుస్తుందని, శాంతి సుస్థిరతకోసం చర్చలకు ప్రాధా న్యం ఇస్తుందని మోడీ అన్నారు. తాను 1950 సెప్టెంబరు 17వ తేదీన జన్మించానని, అదేరోజు భారత్ ఇజ్రాయెల్‌ను ప్రత్యేక దేశంగా గుర్తించిందని హర్షం వ్యక్తంచేసారు. ఇజ్రాయెల్‌పై హమా స్‌చేసిన దాడులు ముంబయిలో 26/11లో జరిగిన దాడులకు పోలిక ఉన్నదని మోడీ గుర్తుచేసారు. ఆనాడు భారత్‌లో 175 మంది చనిపోగా ఇజ్రాయెల్‌లో 1200 మందికిపైగా చనిపోయారని ఆందోళన వ్యక్తంచేసారు. రెండుదేశాలమధ్య నెలకొన్న రక్తసం బంధాలు త్యాగాలకు ప్రతీకలని ప్రధాని అన్నారు. హిందూలోయ, జోర్డాన్‌లోయలమధ్య ఉన్న ప్రాచీన నాగరికతలకు చిహ్నంగా ఈ రెండుదేశాలు కొనసాగాయన్నారు. ఇజ్రాయెల్‌లో ఉన్న ఐరన్‌డోమ్ తరహాలోనే భారత్‌లో అన్ని వాతావరణాల్లోను శతృక్షిపణులు, దాడులను తట్టుకునేందుకువీలుగా సుదర్శన చక్రనిర్మాణం సాగుతోందని, ఇందుకు ఇజ్రాయెల్ పరిజ్ఞానాన్ని కూడా తోడుగా తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యప్రాచ్యం, భారత్, తూర్పు యూరోప్ ఆర్థిక కారిడార్‌ను గుర్తుచేస్తూ చైనా బెల్ట్‌రోడ్ కార్యా చరణకు ధీటుగా ముందుకు వెళుతున్నదని గుర్తుచేసారు. కొత్త ప్రపంచ మార్గాలను నిర్మిస్తున్నామని, ఇంధన పైపులైన్లు, డిజిటల్‌మౌలికవనరులు మిత్రదేశాలమధ్య కొనసాగించడమే భారత్ లక్ష్యమని అన్నారు. అంతకుముందు ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీని ఇజ్రాయెల్‌పార్లమెంట్ నెస్సెట్‌కు తోడ్కొని వెళ్లారు. ఇజ్రాయెల్‌కు గొప్పస్నేహితుడు భారతప్రధాని మోడీ అని అభివర్ణించారు. ఇజ్రాయెల్ ఇండియన్ కూటమిలో గొప్ప ఛాంపియన్ అని అన్నారు. ప్రపంచవేదికపై గొప్పనేతగా మోడీ ప్రకాశించారని కొనియాడారు. భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను గుర్తుచేసిన నెతన్యాహు ప్రధానిమోడీ తనకు స్నేహితుడికంటే ఎక్కువని ఒక సోదరుడి వంటి వారని పేర్కొ న్నారు. అక్టోబరు ఏడోతేదీ జరిగిన దాడులపరంగా ఇజ్రాయెల్‌కు మద్దతుపలికిన భారత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రా యెల్ పార్లమెంటు నెస్సెట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా మోడీ ఇపుడు రికార్డు నెలకొల్పారు. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, దివంగత ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలైయాలు ప్రసం గించారు.


బుధవారం ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# 'నాన్ ఫోకల్' పోస్టుల్లోకి మార్పు

>> అక్రమాలపై కొద్దిరోజులు కిందట ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. మూల్యాంకనంలో అక్రమాలను తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అదనపు డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో సిట్ బృందం ఏర్పాటు చేయాలని న్యాయ స్థానం పేర్కొంది. ఈ దర్యాప్తు జరిపేటప్పుడు రాష్ట్రం వెలుపల ఉన్న ఫోరెన్సిక్ నిపుణుల సహాయం తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. విజయవాడలో జరిగిన మూల్యాంకనం సమయంలో వినియో గించిన బార్‌కోడ్‌లు, అసలు ఓఎంఆర్ షీట్లు, వాటి వివరాలు ఒకదానితో ఒకటి సరిపోలుతున్నాయో? లేదో అనే విషయాన్ని విశ్లేషించాలని స్పష్టం చేసింది. **వారిని ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ :** ఎంపికై ఉద్యోగాలుచేస్తున్న అభ్యర్థులు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున వారందరినీ ప్రాధా న్యం లేని పోస్టులకు బదిలీ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. ఈ వ్యవహా రంలో తీసుకున్న చర్యలపై నివేదికను కోర్టుకు సమర్పించాలని సీఎస్‌కు స్పష్టం చేసింది. మార్చి 16 లోపు గ్రూప్1 జవాబు పత్రాల మూల్యాం కనంలో అక్రమాలపై సిట్ నివేదికను కోర్టుకు సమర్పించాలని సూచించింది. అయితే గ్రూప్ 1 పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులను నాన్ ఫోకల్ పోస్టలలోకి మార్చాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు హైకోర్టుకు హాజరయ్యారు.

# హెరిటేజ్‌కు, విఎస్ఆర్ ఏవియేషన్‌కు సంబంధం లేదు

>> అని, జగన్‌ను పట్టుకోమని బొత్స చెబుతున్నారంటూ లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. సిట్ విచారణలో తేలింది అంతా అదే కదా అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. తమ మీద 6కు పైగా ఫైబర్ నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్, లిక్కర్, ఇసుక, అసైన్ మెంట్ భూములపై కేసులు పెట్టారని దుయ్య బట్టారు. చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని, మంత్రు లకు అయితే గవర్నర్, ఎమ్మెల్యేలు అయితే స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని లోకేశ్ తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని నిలదీశారు. ఒక్క ఆధారమైన చూపారా వాళ్లు పెట్టినవన్నీ తప్పుడు కేసులని మంత్రి మండిపడ్డారు. ఎమ్మెల్యేలకు ఒక యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు పెడతామని మంత్రి లోకేశ్ చెప్పారు. 2 రోజులు పాటు వారు అంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలన్న లోకేశ్ ఈ ఓరియేంటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చం ద్రబాబు అని తాము అంతా విద్యార్థులమని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేలు,ఎంపీలతో జరిగే మీటింగ్‌లు రాజకీయాలకు అతీతమని తెలిపారు. ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే జరుగుతుందని,రాజకీయ ప్రస్తావనలేదని మంత్రిచెప్పారు.

# పిఎసిఎస్ ఉద్యోగుల జీతాలు 20%పెంపు

>> ఆప్కాబ్ ఎండీ రామకృష్ణ తదితరులు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగుల డిమాండ్లపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పెంచిన ప్రయో జనాల అమలును ఉన్నతస్థాయి కమిటీ త్వరలో ప్రకటిస్తుందని వివరించారు. పీఏసీఎస్ ఉద్యోగుల ఇతర డిమాండ్లను కూడా కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని చెప్పారు. పీఏసీఎస్ కంప్యూటరీకరణ, ఈఆర్పీలో రియల్‌టైమ్ లావాదేవీలు, డైనమిక్ ఈవోడీ ప్రక్రియలు, హెచ్ఆర్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లింపు తదితర కీలక బాధ్యతల్ని ఉద్యోగులు నిబద్ధతతో నిర్వహిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఉద్యోగులు విజయవాడలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసి సత్కరించారు.

# రాష్ట్రంలో గ్రూప్-1 అధికారుల బదలీ

>> సంబంధిత అధికారులను తక్షణమే విధుల నుంచి రిలీవ్ చేసి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ బదిలీల నేపథ్యంలో జిల్లాకు చెందిన అమలాపురం ఆర్‌డిఓ కొత్త మాధవి, రామచంద్రపురం ఆర్ డి ఓ దేవరకొండ అఖిల, కొత్తపేట ఆర్‌డిఓ పి శ్రీకర్ బదిలీ కానుండ డంతో పరిపాలనలో తాత్కాలిక ఏర్పాట్లు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# విద్యార్థి మృతి

>> తప్పించుకుని బయటపడ్డాడు ప్రమాదం నుంచి తప్పించుకున్న యువకుడి పరిస్థితి విష మంగా ఉందని మెరుగైన వైద్యం కోసం ఆసు పత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ విషాద ఘట నలో అభిషేక్‌కు ఊపిరాడక మృతి చెందాడని తెలియడంతో కొండయ్య పేటలో విషాదఛా యలు అలుముకున్నాయి. అభిషేక్ తండ్రి భాస్కరరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఎంబీఏ పట్టా చేత పట్టుకుని తిరిగి స్వదేశానికి వస్తాడని ఆశించిన కుటుంబ సభ్యులు మంటల్లో చిక్కుకుని అభిషేక్ మృతి చెందాడని తెలియ డంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## పోక్సో కేసు: నిందితునికి నాలుగేళ్ల జైలు

>> ఫిర్యాదు మేరకు సింగనమల పిఎస్‌లో సిఆర్ నెంబర్ 137/2020, యు/ఎస్ 354(ఎ), 506 ఐపిసి, సెక్షన్ 7 ఆర్/డబ్ల్యూ 8 ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్‌హెచ్‌ఓ రాంభూపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌ఓ మస్తాన్ గౌరవ ఫోక్సో ప్రత్యేక సెషన్స్ న్యాయస్థానం, అనంతపురంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు.

**కోర్టు తీర్పు:** అనంతపురం జిల్లా ఫోక్సో కోర్టు న్యాయమూర్తి చిన్నబాబు ఈ కేసులో మొత్తం 7 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో 25.02.2026న నిందితుడికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.4,000 జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి రూ.50,000 పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును స్పెషల్ పి.పి ఎస్. లక్ష్మినారాయణ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

**పోలీసు అధికారుల కృషి:** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సిఐ ఎస్.విజయ భాస్కర్ గౌడ్, శింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ పర్య వేక్షణలో కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసులు, కానిస్టేబుల్ బి.రామ మోహన్, శింగనమల ప్రాసెస్ పిసి సి.గంగాధర్ సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచి, నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేశారు. వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## వారం - వర్జ్యం

26-02-2026, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
దశమి రా.12.34
మృగశిర మ.12.11
వర్జ్యం : రా.8.07-9.37
దు.ఉ.10.24-11.11, 2) మ.3.07-3.54
శుభసమయం : ఉ.6.00-7.00,సా.7.00-8.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పువహించుట చాలా అవసరము. వ్యాపారములకు ప్రోత్సాహము.

**వృషభం:** విదేశీవస్తువుల ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. పనుల యందు శ్రద్ధాసక్తులు.

**మిథునం:** వినోదమును, సౌకర్యమును కలిగించే వస్తువులను, పూజలకు, దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

**కర్కాటకం:** ఎంతోకాలముగా వాయిదా పడుతున్న విషయములు పరిష్కార మవుతాయి. ప్రకటనలు లాభిస్తాయి.

**సింహం:** మీ ఆలోచనలు కార్యరూపాన్ని సంతరించుకుంటాయి. ఆర్థికపరమైన అంశాలు కొంతమేర ఆశాజనకంగా ఉంటాయి.

**కన్య :** వృత్తిలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి. మీకు న్యాయం చేయవలసిన వాళ్ళే సంపూర్ణంగా న్యాయం చేయరు.

**తుల:** కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కారదశకు చేరుకుంటాయి.

**వృశ్చికం:** చిన్నచిన్న సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కళాత్మక వస్తువులకు అధిక వ్యయం చేసి కొనుగోలుచేస్తారు.

**ధనుస్సు:** వ్యాపారములో చేసే మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. స్థిరాస్తు లను కొనుగోలు చేసే ఆలోచన ఫలిస్తాయి.

**మకరం:** వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు. ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యము పొందుతారు.

**కుంభం:** కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారము అనుకూల దిశలో పయనిస్తాయి.

**మీనం:** ఆరోగ్యమును గురించి వైద్యుని సంప్రదించ వలసి వస్తుంది. మీ నైపుణ్యము నకు తగిన ప్రతిఫలమును పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పునర్విక‌కు మంత్రి లోకేశ్ అండ చిన్నారికి భారీ సాయం

**విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఎంఎ టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్వికకి ఆంధ్రప్రదేశ్ విద్య. ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రూ.6 కోట్ల సమష్టి సాయం ప్రకటిం చారు. గత కొన్ని రోజులుగా చిన్నారి పునర్విక ఆరోగ్యం కోసం సోషల్ మీడియాలో లక్షలాది మంది ఒక మానవతా సైన్యంగా ఏర్పడి నిధులు సమకూరుస్తున్నారు. పోస్టుల ద్వారా పునర్విక కుటుంబానికి నైతిక మద్దతు తెలుపుతున్నారు. శీలీతి టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక ఎంతో ధైర్యంగా ఈ వ్యాధితో పోరాడుతోంది. చిన్నారిని రక్షి ంచుకు నేందుకు ఉన్న ఏకైక మార్గం రూ.16 కోట్ల ఇంజక్షన్. చిన్నారి పట్ల స్పందించిన ప్రతి హృద యం రూ.10 కోట్ల విరాళాలు సేకరించింది. ఇంకా కావాల్సిన రూ.6 కోట్లు మంత్రి నారా లోకేశ్ సమకూరుస్తామని ప్రకటించారు. పున ర్విక పాప ఆరోగ్యం కోసం విరాళాలు ఇచ్చిన వారు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన వారు, ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పునర్విక తల్లిదండ్రులకు తనవంతు సహాయం రూ.6కోట్లు అందజేసి, చిన్నారి పరి పూర్ణఆరోగ్యవంతురాలుఅయ్యేందుకు జరిగే చికి త్సకు సహకరించే చర్యలుతీసుకోవాలని తన

# ప్రజారోగ్యంలో అలసత్వం వద్దు

## నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు

## శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు

విజయవాడ, ఫిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిరక్ష ్యం వహించొద్దని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో అలసత్వంతో వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.బుధవారం సీఎం చంద్రబాబు తన మజిలీ కార్యాలయం నుంచి శ్రీకాకుళం జిల్లాలో డయేరియాపై వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామన్నారు. వీరిద్దరి వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోద వుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. డయేరియా వ్యాధి నివారణకు ప్రజారోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గానే సమీక్షలో పాల్గొని కీలక సమాచారంతెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీనింగ్ చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షణ, సర్వే చేయడం, వ్యక్తిగత శుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుం టున్నామన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని ఆదేశించినట్లు మంత్రి నారాయణ వర్చువల్ సమావేశంలోనే సీఎం చంద్రబాబుకు వివరించారు. డయేరి యాతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు పరామర్శించామని సీఎం చంద్రబా బుకు వివరించారు. డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీకాకుళం డయేరియా ఘటనని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఆ నగర మునిసిపల్ కమిషనర్‌పై సస్పెన్షన్ వేటు వేసింది.

విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహరించి డయే రియా ప్రబలడానికి కమిషనర్ కారణమయ్యారని చర్యలు తీసుకుంది. ఉన్నతాధికారుల నివేదిక తర్వాత కమిషనర్ కూర్మారావును సస్పెండ్ చేస్తూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన 3 రోజుల్లో 76 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట పరిసర ప్రాం తాల్లో డయేరియా విజృంభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం 76 మంది ఆసుపత్రుల పాలయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరిది అనుమానాస్పద మృతిగా అధికారులు చెప్తున్నారు.

# 25 మంది డిఎస్పీలను వెనక్కి రప్పించిన ర్రాష్ట ప్రభుత్వం

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న 26 మంది డిఎస్పీలను ప్రభుత్వం వెనక్కు రప్పించింది.వీరందరు రాజధాని లోని పోలీసు హెడ్ క్వార్టర్‌లో రిపోర్టు చేయాలంటూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.వీరంతా 2018లో గ్రూప్-1 సర్వీసు ద్వారా నేరుగా డీఎస్పీ(సివిల్)లు నియమితులయ్యారు.అయితే హైకోర్టు గ్రూప్-1 సర్వీసులపై విచారణలో ఉన్న ఒక కేసులో భాగంగా వీరందరిని అంతగా ప్రాధాన్యత లేని పోస్టుల్లో నియమించాలని ఆదేశించింది.ఈ ఆదేశాలు అమలు చేయలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను బుధవారం న్యాయస్థానానికి పిలిపించింది. గురువారం లోగా తమ ఆదేశాలను పాటించకుంటే మరో కోర్టు రావాలని ఆజ్ఞాపించింది.దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్.భాను ప్రకాశ్ రెడ్డి(విజయవాడ),గీతారెడ్డి(గూడురు), శ్రీకాంత్ ఎలిశెట్టి( రాజమండ్రి), వల్లెం విష్ణు స్వరూప్(పరవాడ), పైడికాల్వ సాయి ఈశ్వర యశ్వంత్, పెసరు సింధు ప్రియ, దేవినేని పవన్‌కుమార్(విజయవాడ), బలగా హేమంత్‌కుమార్(ధర్మవరం) గుండ్రె భవ్యారెడ్డి(బొబ్బిలి), బిట్రా రఘువీర్(రామచంద్రాపురం), సయ్యద్ మోహ్మద్ అజీర్(నగరి), గుండదేసి భానోదయ (గుంటూరు), కె,అరవింద్(గుంటూరు), జీఎస్ సాయిప్రశాంత్( రామచంద్రాపురం), బిఎల్ఎన్ జగదీశ్,తాళ్లూరి విద్యాశ్రీ(అవనిగడ్డ), జీ,శ్రీవేద(నర్సాపురం),పి.భావన(పీసీఎస్), రాజా చప్పిడి( మచిలీపట్టణం),ఎస్ఎస్ అహ్మద్, కాశీబుగ్గ, కొలికిపూడి ప్రమోద (ఆళ్ళగడ్డ),వీసా ధీరజ్ వినీల్(గుడివాడ),ఎ.బి.ఎస్ పృద్వీతేజ, మర్రిపాటి హేమలత(ఆదోని),సాకే మహేంద్ర (మదనపల్లి)లను పోలీసు ప్రధాన కార్యాలయానికి వచ్చి రిపోర్టు చేయాలని ఆదేశించారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

## అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000025474, విన్నామల చెంగమ్మ, విన్నామల రాఘవయ్య | 16-ఆగస్టు-24 8,60,131/- రూపాయలు ఎనిమిది లక్షల అరవై వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే 13-ఆగస్టు-24 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట ఉప జిల్లా, పెళ్లకూరు మండలం, బంగారంపేట గ్రామ పంచాయతీ, మోదుగులపాలెం గ్రామం, గ్రామ నాథం S.No. 501 ఆ స్థలంలో నిర్మించబడిన RCC ఇంటి అసెస్‌మెంట్ నెం.274, విద్యుత్ సర్వీస్ నెం.361142000197, D.No. 3/274 మరియు 28 అంకణాలు లేదా 224 చదరపు గజాల మధ్య ఉన్న ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించబడిన RCC ఇల్లు 514 చదరపు అడుగులు మరియు ఆ ఇల్లుకు అమర్చిన తలుపులు తలుపు ఫ్రేములు, వెంటిలేషన్లు, అన్ని గృహోపకరణాలు మరియు ఆ ఇంటి ప్రవేశ ద్వారం మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు, తూర్పు: రోడ్డు, పడమర: స్వర్ణ మడెమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: గోను రఘు ఇంటి స్థలం, దక్షిణం: గంధం రాజు ఇంటి స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000041263, చెంబేటి మారయ్య, చెంబేటి చెంగమ్మ | 29-ఏప్రిల్-25 10,67,177/- రూపాయలు పది లక్షల అరవై ఏడు వేల నూట డెబ్బై ఏడు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి | 19-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి రెవెన్యూ జిల్లా నాయుడుపేట ఉప జిల్లా పొల్యూరు మండలం చెన్నప్పనాయుడుపేట గ్రామ పంచాయతీ చెన్నపనాయుడుపేట రెవెన్యూ గ్రామం నల్లగుండ్ల కండ్రిగ గ్రామ నాథం సర్వే నం. 148-2 ఆ ఇంటి స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం అసెస్‌మెంట్ నం. 289 విద్యుత్ సర్వీస్ నం. 0069 కొలత 33 అంకణాలు లేదా 268 చదరపు గజాల స్థలంలో నిర్మించిన భవనం 546 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఆ భవనం 546 చదరపు అడుగుల విస్తీర్ణంలో అమర్చిన తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు వెంటిలేషన్లు అలమరాలు విద్యుత్ వైరింగ్ సాధారణ ప్రవేశం మరియు నిష్క్రమణ అన్నీ ఈజ్‌మెంట్ హక్కులు మరియు అన్నీ భవనం అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు దానిపై తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: నిందలి కృష్ణయ్య ఇల్లు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660002287403 & 22660001082188 ఎలిక ఈశ్వరమ్మ, ఎలిక సింగ రాజు | 27-ఆగస్టు-25 2,69,589/- రూ. రెండు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై తొమ్మిది మాత్రమే & 7,78,945/- రూ. ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే 26-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
బాపట్ల జిల్లా బాపట్ల ఆర్ఓ. గవినివారిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం గవినివారిపాలెం గ్రామం డోర్ నెం 274 విస్తీర్ణం ఎక. 0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాల స్థలం అసెస్‌మెంట్ నెం 886 సరిహద్దుల లోపల సరిహద్దులుగా ఉన్న ఇల్లు మరియు స్థల ఆస్తి విస్తీర్ణం ఎకరాల 0-04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాలు లేదా 162.62 చదరపు మీటర్ల స్థలం అన్ని ఫిక్చర్లు మరియు సౌకర్య హక్కులతో కూడిన 420 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: యెలికా వీరయ్య ఇంటి స్థలం, ఉత్తరం: యెలికా పెద్ద వీరయ్య ఇంటి స్థలం, దక్షిణం: యెలికా పెద్ద వీరయ్య ఇంటి స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 21660000651457, వెండోటి సుధ, వెండోటి శ్రీనివాసులు రెడ్డి | 22-ఆగస్టు-25 11,87,611/- రూ. పదకొండు లక్షల ఎనభై ఏడు వేల ఆరు వందల పదకొండు మాత్రమే 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వెంకటగిరి ఉప జిల్లా, బాలయపల్లి మండలం జయంపు గ్రామ పంచాయతీ, జయంపు గమనాథం, జయంపు గ్రామ రెవెన్యూ సర్వే నం. 169, RCC బిల్డింగ్ అసెస్‌మెంట్ నం. 11 మరియు ఆ భవనంపై ఉన్న స్థలం 224 చదరపు గజాలు లేదా 28 అంకణాల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం 576 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు ఆ ఇంటి విద్యుత్ మీటర్, ముఖ్యమైన గృహోపకరణాలు, ఇంటి తలుపు నం. 2-425, విద్యుత్ సర్వీస్ నం. 3621112001147, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నం. 425 మరియు ఆ భవనంపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు. (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ తేదీ 24-09-2019/డాక్యుమెంట్ నం. 2509/2019 ప్రకారం శ్రీ వి. శ్రీనివాసులుకు అనుకూలంగా) తూర్పు: నాగూరు బాషా ఇల్లు (ప్రస్తుతం రోడ్డు), పశ్చిమం: వెండోటి సుబ్బరామిరెడ్డి ఇల్లు, ఉత్తరం: అయినపర్తి రఘుస్వామి ఇల్లు, దక్షిణం: వెండోటి అశోక్ రెడ్డి ఇల్లు.

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నం.), 21660000719161, జయంపు రమేష్, వి అరుణ | 18-జులై-24 9,19,666/- రూపాయలు తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల అరవై ఆరు మాత్రమే 17-జులై-24 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660000129649 & 22660001430174, గద్దేటి పుల్లమ్మ, గద్దేటి శ్రీనివాస రెడ్డి | 27-మే-25 9,57,491/- [illegible] 26-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000044848, ద్వారం అదిలక్ష్మి | 28-మే-25 9,60,847/- [illegible] 27-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001010605, ఉప్పుగుండూరి రాంబాబు, ఉప్పుగుండూరి శ్రీదేవి | 27-మే-25 14,60,957/- [illegible] 26-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000067584, షేక్ సిలార్ సా, షేక్ మదార్ సాహెబ్ షేక్ మరీమ్ బీ | 24 అక్టోబర్-25 6,25,209/- [illegible] 23-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000428094 & 24660002206036, మదిగిరి విజయలక్ష్మి, మదిగిరి సునీల్ | 15-మే-25 8,18,594/- [illegible] 15-మే-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000558169, సూరద కృపావతి, సూరద జస్వాంత్ | 11-జూన్-25 6,22,897/- [illegible] 04-జూన్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001164533, పిసుపాల వెంకటేశ్వర్లు, పిసుపాల మహేశ్వరమ్మ | 06 ఆగస్టు-25 7,78,850/- [illegible] 05-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001288809, లాము శేఖర్ బాబు, లాము నిరిక్షణ | 27-మార్చి -25 7,87,208/- [illegible] 26-మార్చి-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001691730, కొండిపాక రత్నయ్య, కొండిపాక రత్నమ్మ | 22-ఆగస్టు-25 6,82,683/- [illegible] 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001970835, అద్దూరి యేసుబాబు, అద్దూరి సునిత | 08 అక్టోబర్-25 5,77,110/- [illegible] 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002069714, మందాల వెంకటరావు, మందాల రమాదేవి | 08 అక్టోబర్-25 5,83,280/- [illegible] 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002188420, పమిడి నాగరాజు, [illegible] | 07 మార్చి-25 10,65,463/- [illegible] 24-ఫిబ్రవరి-2025 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002406562, పోలవల్లి యలమంద, పోలవల్లి అంజనా దేవి | 22-ఆగస్టు-25 6,92,440/- [illegible] 20-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660002405873, సయ్యద్ జానీ బాషా, సయ్యద్ మాబిలి | 18-ఆగస్టు-25 7,07,320/- [illegible] 16-ఆగస్టు-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000378275, కొవ్వా రెడ్డి రాజేష్, కొవ్వా రెడ్డి లక్ష్మమ్మ | 11-జూన్-25 7,17,348/- [illegible] 04-జూన్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు/రుణ ఖాతా నం. పేరు | 13(2) నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000008824, బోడ సుబ్బారావు, బోడ కోటేశ్వరమ్మ | 28-నవంబర్-25 5,92,219/- రూ. 28-నవంబర్-25 నాటికి ఐదు లక్షల తొంభై రెండు వేల రెండు వందల పంతొమ్మిది మాత్రమే | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
పల్నాడు జిల్లా నరసరావుపేట రోడ్డు క్రోసూర్ ఎస్ఆర్ఓ కోసూర్ మండలం దొడ్లేరు గ్రామ పంచాయతీ దొడ్లేరు గ్రామ సర్వే నం. 221 అసెస్‌మెంట్ నం. 459 డోర్ నెం. 3-59 స్థల విస్తీర్ణం 291.66 చదరపు గజాలు లేదా 244.99 చదరపు మీటర్ల స్థలం మరియు 910 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నివాస గృహం తూర్పున సరిహద్దు: పంచాయతీ బజార్ 35 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్ 35 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ 75 అడుగులు, దక్షిణం: షేక్ బుడే ఇల్లు 75 అడుగులు

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000662561, గొల్లపల్లి సత్తిబాబు, గొల్లపల్లి దేవి | 08-అక్టోబర్-25 9,99,202/- రూ. తొమ్మిది లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల రెండు మాత్రమే 08-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000637209, దేవరకొండ రత్న కుమార్, దేవరకొండ సునన్న | 11-జూన్-25 9,00,530/- [illegible] 04-జూన్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000928602, అతి మునల రెడ్డి, అతి తిరుపతమ్మ | 08-జులై-25 6,17,130/- [illegible] 08-జులై-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660001438656, పులి వెంకటేశ్వర్లు, పులి కృష్ణ కుమారి | 01-సెప్టెంబర్-25 9,24,007/- [illegible] 01-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24630000071903, పాయల వీరాంజనేయులు, పాయల విజయలక్ష్మి | 29-అక్టోబర్-25 9,35,912/- [illegible] 28-అక్టోబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000767165, తురక లక్ష్మయ్య, తురక పెద్ద వెంకటయ్య | 06-ఆగస్టు-25 9,67,978/- [illegible] 05-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000047352, సాతుపాటి కిషోర్, సాతుపాటి జయశీలం, సాతుపాటి దానియేలు | 06-ఆగస్టు-25 5,74,517/- [illegible] 05-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22660001140740, దూలపల్లి క్నాక్స్ బాబు, దూలపల్లి నాగమణి | 27-ఆగస్టు-25 7,08,740/- [illegible] 26-ఆగస్టు-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001785153 & 22660001360005, వర క్రిష్ణ, వర అరుణజ్యోతి | 12-సెప్టెంబర్-25 2,29,859/- [illegible] & 7,09,317/- [illegible] 10-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 22630000065718, పాలిపోగు వెంకటరావు, పాలిపోగు మరియమ్మ | 24-అక్టోబర్-25 6,86,753/- [illegible] 23-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 24660000264920, కసుమూరి శ్రీను, కసుమూరి రమణ | 27-మే-25 8,53,068/- [illegible] 26-మే-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000002836, నేలపూడి శ్రీనివాసులు, నేలపూడి రాజ్యలక్ష్మి | 31-జనవరి-25 9,85,537/- [illegible] 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000520651 & 24660002598296, సందమూరి రాంబాబు, సందమూరి లక్ష్మి | 17-అక్టోబర్-25 6,50,800/- [illegible] & 4,02,623/- [illegible] 17-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23630000036002, కోలా సుబ్బారావు, కోలా గంగారత్నం | 29-అక్టోబర్-25 8,28,078/- [illegible] 28-అక్టోబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660000982660, కుదుమూల రామయ్య, కుదుమూల వెంకటేశ్వర్లు, కుదుమూల వాణరమ్మ | 03-అక్టోబర్-25 8,19,890/- [illegible] 26-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.), 23660001190333, తంగిరాల రమేష్, తంగిరాల సంధ్యా రాణి | 13-నవంబర్-24 9,51,301/- [illegible] 14-అక్టోబర్-24 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001272849, దోసూరి దివ గంగా, దోసూరి సీతారామ ప్రసాద్ | 08-జులై-25 6,37,626/- [illegible] 08-జులై-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible]

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001479460, మద్దసాని రాంబాబు, మద్దసాని రాధిక | 12-సెప్టెంబర్-25 7,67,744/- [illegible] 10-సెప్టెంబర్-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
[illegible] నెం 886-1 అసెస్‌మెంట్ నెం 358 సరిహద్దుల కొలత: 17 అంకణం లేదా 136 చదరపు గజాల స్థలం మరియు దానిలో 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు మరియు 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం 3251220000290 మొదలైనవి తూర్పు: రాజవీధి, పడమర: కుదుముల రామయ్య ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: కత్తి రవిచంద్ర ఇల్లు మరియు స్థలం, దక్షిణం: పోలూరు లక్ష్మమ్మ ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (లోన్ ఎ/సి నెం.) 23660001970275, విజయకుమారి పర్వత, మంచాల సనత్ కుమార్ | 01-ఫిబ్రవరి-25 10,13,896/- రూపాయలు పది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల తొంభై ఆరు మాత్రమే 16-జనవరి-25 నాటికి | 21-ఫిబ్రవరి -26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా చిలకూరు మండలం ఏరూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాల సైట్ నం. 173-ఎ ఆర్‌సిసి హౌస్ అసెస్‌మెంట్ నం. 299 ప్రకారం 42 అంకణం లేదా 336 చదరపు గజాల ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి తూర్పు: కె. జయమ్మ ఇల్లు, పశ్చిమం: కాలిబాట, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఎం. వినోక్ కుమార్ ఇల్లు

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002రి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏదైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 25/02/2026 స్థలం: ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-స-జాన్సన్

# అన్నదాతకు 'అకాల' కష్టాలు

కాలం కాని కాలంలో పొద్దుపొడిచినా, వాన కురిసినా, చీకటి విప్పారినా విచిత్రమే. అంతే కాదు వరుణదేవుని కరుణాకటాక్షాలకోసంఎదురు చూసి నిరుత్సాహపడే రైతుకు పంట పనమీదనో, పండు చెట్టుకో వేలాడుతున్నప్పుడు వరుణుడు కాస్సేపు బీభత్సం సృష్టించినా మిగిలేది దు:ఖమే. ఆ దుఃఖప్రాప్తికి కారణం వాతావరణ మార్పులే. నిన్న,మొన్న తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విరివిగా కురిసాయి. పంట పరిపక్వ దశలోనూ, దిగుబడులు వచ్చే సమయంలో చిన్నపాటి చినుకయినా పంట ఊపిరి తీస్తుంది. అదే జరిగింది. పగటి పూట ఎండలున్నా రాత్రిపూట తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. కొన్ని చోట్ల ఈదురు గాలులు వీచాయి. ఈదురు గాలికి చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడి బాగా విద్యుత్ అంతరాయమయ్యింది. తెలంగాణలోని కాళేశ్వరం, పూస్కపల్లి, మజీద్ పల్లిలో అక్కడక్కడ చేలో ఆరబోసిన మిరపపంట తడిసిపోయింది. మజీద్ పల్లిలో చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేల కొరిగింది. వాతావరణ మార్పులకు మామిడిపూత రాలిపోతోంది. ఇప్పుడే మామిడి సీజన్. ఈ సీజన్‌లో వాతావరణంలో తేడా వచ్చి పూత రాలిపోతే మామిడి రైతును ఆ దేవుడు కూడా రక్షించలేడు. చెన్నూరు మండలంలోని కన్నెపల్లి గ్రామానికి రహదారిలో ఎల్లబోయిన్ మల్లేష్‌కి ఐదెకరాల మామిడితోట ఉంది. మంచి దిగుబడి, సస్య రక్షణ కోసం ఎంతో ఖర్చుచేశాడు. తీరా వాతావరణంలోని మార్పులు మామిడి పూత మీదపడింది. దాంతో ఇంట్లో పురుగుమందు తాగగా ఆదివారం మృతి చెందాడు. మరెందరో మామిడి రైతులు అకాల వర్షానికి భీతిచెంది ఆందోళనగా ఉన్నారు. ఖానాపూర్ మండలంలో భారీ ఎత్తు మామిడి పూత రాలిపోయింది. నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు కళ్లాల్లో ఆరబోసిన పసుపుకొమ్ములు తడిసాయి. మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తీసుకొచ్చిన పసుపు పంట తడిసింది. కాగా రైతులు టార్పిలిన్‌లు కప్పాలని ప్రయత్నించే లోపు బాగా తడిసి, నీరు నిల్వ ఉండిపోయింది. జిల్లాలో 24వేల ఎకరాల్లో పసుపు సాగు జరిగింది. మొత్తమంతా వాన దేవుడిపరమే. ఆంధ్రప్రదేశ్‌లో వరి పంటకు చాలా నష్టమైంది. ఉత్తర, దక్షిణ కోస్తాల్లో పంటలు నేలనంటాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. దీని ప్రభావంతో ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోని వికారాబాద్, తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసాయి. గాలివాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అకాలవర్షాలు రైతులే కాదుచిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు. జొన్న, పత్తి మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. వరి,నువ్వు, శనగ, పెసర,మిర్చి పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఈసారి వాతావరణ మార్పు ఏ ప్రాంతాన్నో కాకుండా దాదాపు అన్ని ప్రాంతాల్లోనూ అకాల వర్షాలు చుట్టుముట్టాయి. దక్షిణ కర్ణాటక నుంచి మరఠ్వాడ వరకు ఉపరితల ద్రోణి ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ గ్యాంగ్‌టక్ ప్రాంతం నుంచి తూర్పు కోస్తాంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా మరో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. చినుకులు ఉండేది రెండే రోజులైనా వాన బీభత్సం పంటలను వర్షార్పణం చేసింది. వర్షం వస్తున్నప్పుడు వచ్చే శబ్దాలేమిటో తెరిపిచ్చాక కానీ తెలియదు. పంట నష్టమూ అంతే. అకాల వర్ష పర్యవసానం ఎన్నో వృక్షాలను నేలకూల్చింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం మామిడి రైతు పరిస్థితి దుర్భరంగా మారింది. చలి తీవ్రత వలన పూత ఆలస్యమైంది. తీరా పూత మొదలయ్యాకపండయ్యే సమయంలో ఎలాంటి అకాల వర్షాలు వచ్చినా రైతునెత్తి మీద పిడుగుపడినట్లే. నవంబర్‌లో రావాల్సిన పూత జనవరిలో వచ్చింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో పూత మెరుగ్గాఉంది. ఇక తాజా వాతావరణ మార్పులతో చీడపీడలు ఆశించి బూజు పట్టి పిందెలు రాలిపోతున్నాయి. తెలంగాణ జిల్లాల్లో మొన్న రాత్రి మంచి వర్షం కురిసింది. మామిడి దిగుబడులు బాగా తగ్గిపోతాయని రైతాంగంలో ఆందోళన బయలు దేరింది. ఇదిలా ఉంటే ఆయా ప్రాంతాలలో వ్యవసాయ అధికారులు తక్షణమే రైతుకు ఊరటకలిగించే సహాయ సహకారాలు అందించాల్సిన తరుణం ఆసన్నమైంది. తక్షణమే పంట నష్టాలను అంచనా వేసి ఆర్థిక సహాయం అందచేయడం తక్షణ కర్తవ్యంగా భావించాలి. దీనస్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకుంటే తప్ప మరో పంటపై దృష్టి పెట్టలేడు. చేతికొచ్చిన పంట నేల కొరిగి తడిసిపోయిన కారణంగా మళ్లీ వాటిని ఒబ్బిడి చేసుకునేందుకు తాత్కాలిక సహాయం అందించే నిర్ణయం తీసుకోవాలి. మంగళవారం హైదరాబాద్ నగరంలో కూడా అకాలవర్షం ముంచెత్తింది. నగరమంతా ట్రాఫిక్ జామ్, దాటుకుని ఇల్లు చేరడానికి నగరవాసులకు చాలా కష్టమైంది. కొన్ని ఆరుతడి పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు ఆనందపడ్తున్నారు. తెలంగాణలోని జంటనగరాలు ఆరెంజ్ అలర్ట్ నీడన ఉన్నాయి. మరో రెండురోజులు వర్షాల తప్పవన్నసంకేతమిది.ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కుదామన్నా మళ్లీ వాన రాకడ సమాచారంతో రైతు మళ్లీ వర్షమొస్తే ఎలారా భగవంతుడా! అని ఆకాశం కేసి చూస్తున్నాడు. ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతునిక ప్రభుత్వమే ఆదుకోవాలి.

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



హెచ్.లాంగ్‌ఫెలో

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కల్తీ పాల వైపరీత్యం

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృత్యువాత పడడం, ఇంకోనలుగురు బాలలు తీవ్ర అస్వస్థతలో ఉండడం,మరి కొంతమంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉండడం తీవ్ర బాధాకరం. ఒక వ్యక్తి ఇంటింటికీ తిరిగి పోసినపాలలో జరిగిన కల్తీ,100కు పైగా ఖాతాదారులైన కుటుంబాలకు అనారోగ్య హేతువుగా మారినట్లు తెలుస్తోంది. రసాయనాలు కలిపిన పాలు తీసుకున్న వారిలో వారిమూత్రపిండాలు పాడైనట్టు నిర్ధారణజరిగింది. ఇలాంటి కల్తీ ద్వారా జరిగిన మరణాలు కేవలం మామూలు మరణాలు కాదు మానవ హత్యలు. వీటికి అడ్డుకట్ట పడాలంటే దొరికిన నేరస్తుణ్ణి శిక్షించడం ఒక్కటే చాలదు. వ్యవస్థాగత సంస్కరణలు అవసరం.

- డా. డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### ప్రభుత్వ సూచనలు పాటించాలి

అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న శాంతి చర్చలు ఫలించక రాబోయే ముప్పు దృష్ట్యా ప్రవేశ భారతీయులను వారి సొంత నివాసాలకు వెంటనే రావాలని భారతీయ ఎంబేసీ సరైనసూచలను,సలహాలను ఇవ్వడందేశ పౌరుల పట్ల బాధ్యత సూచకమే. వారిలో చదువుకోసం వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అందరికీ బాధాకరం. ఇది వారి భావి జీవిత సమస్య. యాత్రికులు,పర్యాటకులకు ధనం, సమయం వృథా. ఏదో కుటుంబ మెరుగు కోసం వెళ్ళే వారికి కుటుంబ పోషణ సమస్య. దేశాల మధ్య ఉమ్మడి సహకార, సంఘీభావం, శాంతిఎంతో అనివార్యం.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### బృహత్తర అవకాశం

ఈయూ ఒప్పందంభారత ఔళిరంగానికి బృహత్తర అవకాశం కానుందా అంటే అవుననే సమాధానం వస్తుంది. 2000లో 6.6 శాతమున్న ఉత్పత్తులు ఇప్పుడు 2023 నాటికి 4.4 శాతానికి తగ్గినాయి. ఇప్పుడు బాంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరత భారత్, బాంగ్లాదేశ్ మధ్య కుదిరిన ఒప్పందం స్వేచ్ఛయుత వాణిజ్యఒప్పందం అయితే బాంగ్లాదేశ్‌లో ఉన్న మత చందసవాదా పరిస్థితులు కూడా బంగ్లా ఉత్పత్తిదారు హోదా ను కోల్పోవడానికి కారణమైంది. ఆ అవకాశాన్నిభారత్ అంది పుచ్చుకోవాలి.

- భారత అవినాష్, జనగామ

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం. దీనివలన దాదాపు 8లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది. ఇదేరీతిలో సింగరేణి డిట్రైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాం. ప్రస్తుతం 40,000 రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి8 లక్షల బీమాసౌకర్యం కల్పిస్తున్నారు.అయితే కొన్నిదీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్‌పేషంట్ వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో కొత్తగా పుట్టుకవస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లిపోతున్నారు.

- దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

### పర్యాటక రంగం ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగం కేవలం వినోద సాధనం మాత్రమే కాదు, అది ఆర్థిక వ్యవస్థకుఊపిరిపోసే శక్తివంతమైనయంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు,తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్నికలిగిఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్లు నిర్మించడమే కాకుండా, మెరుగైనరవాణా,పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం. ముఖ్యంగా పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో స్థిరమైన టూరిజం నమూనాలను అనుసరించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హెల్త్ పాలసీ వర్తింపజేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు,రిటైర్డ్ఉద్యోగులకు త్వరలో ప్రవేశపెడుతున్న హెల్త్ పాలసీని పెన్షన్ లేని ఎన్‌పీఎస్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలి.ఈ మధ్యకాలంలో పాత పెన్షన్ విధానాన్నిరద్దుచేసి ఎన్.పి.ఎస్.విధానంలో ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ సమయంలో ఇస్తున్నారు. వీరికిపెన్షన్ రావడంలేదు. కాబట్టి రిటైర్డ్ ఉద్యోగులు అందరికీ,ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్నవారికి,పాతపెన్షన్ విధానంలో వారికి, హెల్త్ పాలసీని వర్తింపజేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# బాలల సృజనాత్మకతకు గొడుగు పడదాం

**సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం. కుటుంబం జాగ్రత్తమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు. ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే శక్తివంతమైంది. నియంత్రిత డిజిటల్ వినియోగమే సృజనాత్మక భారత భవిష్యత్తుకు భరోసా.**

మేకిరి దామోదర్

ప్రశ్నలే పురోగతికి పునాది,ప్రతి మనిషిలోనూ పుట్టుకతోనే ఒక ఆలోచనాపరుడు దాగి ఉంటాడు. ఒక చిన్నారి మొదటిసారి ఎందుకు?" అని అడిగే క్షణం నుంచే ఆలోచన ప్రారంభమవుతుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే తపన, చూసినదాన్ని విచారించాలనే స్వభావం, తెలియని దాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి ఇవే మానవ మేధస్సుకు పునాది. చిన్న పిల్లలను గమనిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఒక చీమ నడుస్తుంటే దాన్ని ఎందుకు చూస్తుందో, ఆకాశం నీలంగా ఎందుకు ఉంటుందో, పక్షులు ఎగరగలుగుతాయో వారి ప్రశ్నలకు అంతం ఉండదు. ఈ ప్రశ్నల వెనుక ఉన్నది అల్లరి కాదు, అది సృజనాత్మక మేధస్సు. కానీ సమాజం, కుటుంబం, వ్యవస్థ ఈమూడింటిలో ఎక్కడో ఒకచోట ఆ ప్రశ్నల ప్రవాహం అడ్డుకుంటూ పోతుంది. ఇంత ప్రశ్నలు అడగకు, నిశ్శబ్దంగా ఉండు, ఇది అలాగే ఉంటుంది. అనే సమాధానాలు చిన్నారి ఆలోచన తలుపులు మూసేస్తాయి. ప్రశ్నించడం ఆగిన చోట ఆలోచన ఆగిపోతుంది. ఆలోచన ఆగిన చోట సృజన క్షీణిస్తుంది. ఇప్పుడేమో మరో సవాలు మన ముందుంది డిజిటల్ ప్రపంచం. ఇది జ్ఞానానికి ద్వారం కూడా. అదే సమయంలో మేధస్సును మాయలో ముంచే శక్తి కూడా దానిదే. అందుకే ఈ ప్రశ్న తప్పనిసరిగా అడగాలి. డిజిటల్ యుగంలో మన పిల్లల ఆలోచనా స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడాలి?. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని మన చేతిలోపెట్టింది. సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. విద్య, వినోదం, సంభాషణ అన్నీ ఒకే పరికరంలో అందుబాటు లోకి రావడం వల్ల ఈ సౌలభ్యం మానవ జీవితాన్ని సులభతరం చేసింది. అయితే అదే సాంకేతికత చిన్నారుల సహజ ఆలోచనా ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతోందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. నేటి పిల్లలకు ఆడుకునే మైదానం కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ ఆకర్షణీయంగా మారుతోంది. కథల పుస్తకం కంటే వీడియో ఎక్కువ ఆసక్తికరంగా కనిపిస్తోంది. శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నది ఏమిటంటే ఐదేళ్లలోపు పిల్లలకు ప్రత్యక్ష సంభాషణ, కథలు, పాటలు, అనుభవాత్మక ఆటలు అత్యవసరం. ఇవి మెదడులోని నాడీకణాల అనుసంధానాలను సంబంధాల ద్వారానే మెరుగుపడతాయి. కానీ అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో కొన్ని సమస్యలు పెరుగుతున్నాయని అనేక అంతర్జాతీయ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఏకాగ్రత లోపం ఆందోళన, చిరాకు నిద్రలేమి సామాజిక వేరుపాటు తక్షణ ఫలితాలపై ఆధారపడే అలవాటు డిజిటల్ కంటెంట్ ఎక్కువగా వేగవంతంగా, రంగుల మయంగా, తక్షణ స్పందనలతో రూపొందించబడుతుంది. దీనివల్ల పిల్లల మెదడు నిరంతరం ఉత్తేజిత స్థితిలో ఉంటుంది. నెమ్మదిగా ఆలోచించడం, లోతుగా చదవడం, విశ్లేషించడం వంటి నైపుణ్యాలు తగ్గే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు ఈ అంశాన్ని గంభీరంగా పరిగణిస్తున్నాయి. అమెరికాలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలపై పరిమితులు ఉన్నాయి. యూరోపియన్ యూనియన్ డిజిటల్ సేవల చట్టం ద్వారా పిల్లల రక్షణకు కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఆస్ట్రేలియా వయోపరిమితి అమలులో కఠిన విధానాలు తీసుకొస్తోంది. దక్షిణ కొరియా ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. చైనా మైనర్లకు గేమింగ్ సమయాన్ని పరిమితం చేసింది. ఈ చర్యలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి. సాంకేతికతను నిరాకరించడం కాదు, దాన్ని నియంత్రించడం అవసరం. పిల్లల డిజిటల్ అలవాట్ల నియంత్రణ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు చెప్పిన మాటల కంటే చూసిన ప్రవర్తనను ఎక్కువగా అనుసరిస్తారు. పెద్దలు ఎప్పుడూ ఫోన్‌లో ముని గితే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరించడం సహజం. కాబట్టి కుటుంబం నుంచే నియంత్రణ ప్రారంభం కావాలి. ఇంట్లో స్క్రీన్ టైమ్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. భోజనం, నిద్ర సమయంలో పరికరాలను దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులంతా కలిసి సంభాషణకు, పుస్తక పఠనకు, బహిరంగ ఆటలకు సమయం కేటాయించాలి. పిల్లలతో సోషల్ మీడియా గురించి తెరవెనుక చర్చించాలి. ఆన్‌లైన్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వారు స్వేచ్ఛగా పంచుకునే వాతావరణం కల్పించాలి. భయం కాకుండా అవగాహన కలిగించాలి. నియంత్రణ కాకుండా దిశానిర్దేశం చేయాలి. పాఠశాలలు కూడా బాధ్యత వహించాలి. డిజిటల్ సాక్షరతను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. ఆన్‌లైన్ భద్రత, సమాచార విశ్లేషణ, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను బోధించాలి. ప్రభుత్వాల స్థాయిలో కూడా కఠిన చర్యలు అవసరం. వయస్సు, ధృవీకరణ విధానాలను కచ్చితంగా అమలు చేయాలి. హానికర కంటెంట్‌పై కఠిన నియంత్రణలు ఉండాలి. డిజిటల్ వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కృత్రిమ మేధస్సు (ఎఐ) విద్యలో ఒక సాధనంగా ఉపయోగపడాలి. కానీ అది స్వతంత్ర ఆలోచనకు ప్రత్యామ్నాయంగా మారకూడదు. విద్యార్థి ఆలోచించాలి, సాంకేతికత సహాయం చేయాలి. సాంకేతికత మనిషికి సేవ చేయాలి, మనిషి సాంకేతికతకు బానిస కాకూడదు. నియంత్రిత డిజిటల్ యుగమే సృజనాత్మక భవిష్యత్తు బాల్యం అనేది భావిసమాజానికి పునాది. ఈ దశలో సృజనాత్మకతను అణచితే, రేపటి ఆవిష్కరణలను మనమే అడ్డుకున్నట్టే. డిజిటల్ ప్రపంచాన్ని పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దానిపై నియంత్రణ సాధ్యం.కుటుంబం జాగ్రత్తమైతే, పాఠశాల దిశానిర్దేశం చేస్తే, ప్రభుత్వం దృఢ విధానాలు అమలు చేస్తే మన భవిష్యత్ తరాలు మానసికంగా ఆరోగ్యవంతమైనవిగా, సృజనాత్మకంగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు.ప్రశ్నించే స్వభావాన్ని కాపాడాలి. ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి. సాంకేతికతను సాధనంగా మార్చాలి. ప్రశ్నించడం ఆ పని పిల్లలే రేపటి ఆవిష్కర్తలు. ఆలోచనలు ఆ పని రేపటి సమాజమే



# వృద్ధతరం భారం కాదు.. హారమే!

మద్రాపు వసుంధరా దేవి

భారతదేశం అంటేనే నవయవ్వనానికి చిరునామా. ప్రపంచమంతా ముసలితనంతో వణికిపోతుంటే, మన దేశం మాత్రం తన 'డెమోగ్రాఫిక్ డివిడెండ్' (యువ శక్తి)తో దూసుకుపోతుందని మనం ఇప్పటివరకు గర్వంగా చెప్పుకున్నాం. కానీ, తెర వెనుక దృశ్యం వేగంగా మారిపోతోంది. వెండి వెలుగుల వెనుక ముంచుకొస్తున్న చీకటిలా.. భారత్లో వృద్ధుల జనాభా పెరగడం, జననాల రేటు తగ్గడం అనేది రానున్న రెండు దశాబ్దాల్లో దేశం ఎదుర్కోబోయే అతిపెద్ద సామాజిక, ఆర్థిక సవాలు కానుంది. గడిచిన దశాబ్ద కాలంలో దేశంలో సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) గణనీయంగా పడిపోయింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్‌ఎస్5) లెక్కల ప్రకారం, భారత సగటు సంతానోత్పత్తి రేటు ఇప్పుడు 2.0కు చేరుకుంది. అంటే, జనాభా స్థిరంగా ఉండటానికి అవసరమైన 2.1 శాతం కంటే ఇది తక్కువ. దీని అర్థం ఏమిటంటే, భవిష్యత్తులో మన దేశంలో పిల్లల సంఖ్య తగ్గి, వయసు పైబడిన వారి సంఖ్య అమాంతం పెరగబోతోంది. గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, 2021 నాటికి దేశ జనాభాలో 60 ఏళ్లు పైబడిన వారు సుమారు 10.1 శాతంగా ఉండగా, 2036 నాటికి ఇది 15 శాతానికి, 2050 నాటికి ఏకంగా 20 శాతానికి చేరుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మెరుగైన వైద్య సదుపాయాలు, పెరిగిన ఆయుర్దాయం ఒక రకంగా శుభపరిణామమే అయినా, దానికి తగ్గట్టుగా మన సామాజిక వ్యవస్థలు సిద్ధంగా లేకపోవడమే అసలైన ఆందోళన. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల నీడలో వృద్ధాప్యం హాయిగా, భరోసాగా గడిచేది. కానీ నేడు సమాజం పూర్తిగా 'అణు కుటుంబాల' (న్యూక్లియర్ ఫ్యామిలీస్) మయమైపోయింది. ఉపాధి కోసం, ఉన్నత చదువుల కోసం యువత పట్టణాలు, విదేశాలకు తరలిపోతుండటంతో పల్లెల్లోనూ, నగరాల్లోనూ వృద్ధులు ఒంటరివారవుతున్నారు. ఈ క్రమంలోనే 'ఎమ్టీ నెస్ట్ సిండ్రోమ్' అనే మానసిక రుగ్మత నేడు భారతీయ ఇళ్లలోకి నిశ్శబ్దంగా ప్రవేశిస్తోంది. పిల్లలు దూరమయ్యాక ఖాళీ అయిన ఇళ్లలో, ఒంటరితనంతో కుమిలిపోతున్న వృద్ధుల సంఖ్య పెరగడం భవిష్యత్తులో తీవ్రమైన మానసిక ఆరోగ్య సంక్షోభానికి దారితీయవచ్చు. ఈ విపత్కర పరిస్థితుల్లోనే 'సిల్వర్ ఎకానమీ' అనే సరికొత్త ఆర్థిక కోణంపై చర్చ మొదలవ్వాలి. వృద్ధులను కేవలం



సామాజిక భారంగా చూడకుండా, వారి అవసరాలను ఒక ఆర్థిక చోదక శక్తిగా మలచుకోవడమే ఈ వ్యవస్థ ఉద్దేశ్యం. తల నెరిసిన వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల వారి కోసం ప్రత్యేకమైన ఉత్పత్తులు, సేవలకు డిమాండ్ పెరుగుతుంది. జపాన్, జర్మనీ వంటి దేశాలు ఇప్పటికే వృద్ధాప్యానికి అనువైన గృహ నిర్మాణాలు, ప్రత్యేక ఆరోగ్య పరికరాలు, వృద్ధులకు సరిపడే పౌష్టికాహారం,వినోద సాధనాల ద్వారా భారీ ఎత్తున 'సిల్వర్ మార్కెట్'ను సృష్టించాయి. భారత్ కూడా వృద్ధులను కేవలం పెన్షన్ల మీద ఆధారపడే వర్గంగా కాకుండా, ఉత్పాదక రంగంలో భాగస్వాములుగా మార్చాలి. శారీరక శక్తి ఉన్నంత వరకు వారి అనుభవాన్ని వాడుకోవడానికి ప్రభుత్వాలు 'రీస్కిల్లింగ్' కార్యక్రమాలను చేపట్టాలి. ఆర్థిక కోణంలో చూస్తే యువత శాతం తగ్గడం వల్ల దేశ ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉంది. పన్నులు కట్టే శ్రామిక శక్తి తగ్గి, ప్రభుత్వం నుండి సాయం ఆశించే వృద్ధుల సంఖ్య పెరిగితే ఖజానాపై మోయలేని భారం పడుతుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉండటం వల్ల, ఉత్తరాది కంటే ముందే దక్షిణాది రాష్ట్రాలు వృద్ధాప్యం వైపు అడుగులు వేస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన వంటి రాజకీయ అంశాల్లోనూ అసమానతలు తలెత్తవచ్చు. వైద్య రంగంపై ఒత్తిడి కూడా ఊహాతీతం కానుంది. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధుల కోసం ప్రత్యేకమైన 'జెరియాట్రిక్ కేర్' (వృద్ధాప్య వైద్యం) వ్యవస్థలు మన దగ్గర ఇప్పటికీ శైశవ దశలోనే ఉన్నాయి. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్రమైన జాతీయ వృద్ధాప్య విధానాన్ని (నేషనల్ పాలసీ ఫర్ ఓల్డర్ పీపుల్స్) పటిష్టం చేయాలి. కేవలం పెన్షన్ నిధులు పెంచడం పరిష్కారం కాదు. ప్రతి జిల్లా కేంద్రం లోనూ అత్యాధునిక వృద్ధాశ్రమాలు, డేకేర్ సెంటర్లు, హోమ్‌కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. సామాజికంగా చూస్తే, వృద్ధులను భారంగా కాకుండా ఒక 'జ్ఞాన నిధి'గా చూసే సంస్కృతిని పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో పెంపొందించాలి. యువత కొరతను అధిగమించేం దుకు పరిశ్రమల్లో ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి. జనాభా లాభం (డెమోగ్రఫీ డివిడెండ్) అనేది ఎల్లకాలం ఉండదు. అది 'జనాభా భారం' (డెమోగ్రఫీ బర్)గా మారకముందే మేల్కొనడం మనందరి బాధ్యత. మనసున్న సమాజంగా మనం వృద్ధాప్యానికి భరోసానిచ్చినప్పుడే, అభివృద్ధి చెందిన

# 'పద్మవ్యూహం'లోకి కవిత అడుగులు!



పురుషోత్తం నారగౌని

రాజకీయాలు ఎప్పుడూ పూల పాన్పు కావు, అది నిరంతరం సాగే ఒక చదరంగం.ఒకప్పుడు అధికార దర్పంతో, ప్రజాభిమానంతో వెలుగొందిన నాయకులు సైతంఅనూహ్యమైన కష్టకాలంలో పడటం, ఆటుపోట్లను ఎదుర్కోవడం ప్రజాస్వామ్య చరిత్రలో కోకొల్లలు. సరిగ్గా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా అచ్చం ఇలాంటిదే. ఇది కవిత రాజకీయ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం అని నిర్మొహమాటంగా చెప్పవచ్చు. అయితే, ఒక నాయకురాలి రాజకీయ ప్రస్థానాన్ని కేవలం ఒక పరాజయం లేదా ఒక సంక్షోభం ఆధారంగా మాత్రమే బేరీజు వేయడం అసంపూర్ణ విశ్లేషణే అవుతుంది. ఆమె ప్రస్తుత పరిస్థితిని, భవిష్యత్ వ్యూహాలను అర్థం చేసుకోవాలంటే ఆమె రాజకీయ ఉదంతాన్ని, క్షేత్ర స్థాయిలో ఆమెకున్న అనుభవాన్ని కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. కవిత కేవలం ఒక ముఖ్యమంత్రి కుమార్తెగా రాజకీయాల్లోకి పారాచూట్ ద్వారా దిగిన నాయకురాలు కాదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సాంస్కృతిక అస్తిత్వాన్ని ఒక రాజకీయ ఆయుధంగా మలచడంలో ఆమె చూపిన చొరవను ఎవరూ కాదనలేరు.'తెలంగాణ జాగృతి' అనే సంస్థను స్థాపించి, తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడమే కాకుండా, మహిళలను, యువతను ఉద్యమంవైపు నడిపించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆ క్షేత్రస్థాయి నెట్‌వర్క్ సంస్థాగత నిర్మాణమే ఆమెను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలిగా, ఆ తర్వాత శాసనమండలి సభ్యురాలిగా చట్టసభల్లోకి అడుగుపెట్టేలా చేసింది. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఆమె పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ అత్యంత క్రియాశీలకమైన, బలమైన నాయకురాలిగా చెరగని ముద్ర వేశారు. కానీ,కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. గెలుపు ఒక మాయ అయితే, ఓటమి ఒక గుణపాఠం. ఒకప్పుడు ఆమె కనుసన్నల్లో నడిచిన అధికార యంత్రాంగం, ఆమె చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణం నేడు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని బీఆర్ఎస్ నాయకత్వం వేసిన అడుగులు అనూహ్యంగా బెడిసికొట్టాయి. ఆ జాతీయ వ్యూహాల వైఫల్య ప్రభావం నేరుగా కవిత రాజకీయ భవిష్యత్తుపై తీవ్రంగాపడింది. ముఖ్యంగా ఢిల్లీమద్యం కుంభకోణం ఆరోపణలు, కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ విచారణలు,ఎవరూ ఊహించని విధంగా తీహార్ జైలు జీవితం గడపాల్సిరావడం ఆమె ఇమేజ్‌ను, ప్రతిష్టను మూలమట్టంగా కుదిపేశాయి. ప్రజాజీవితంలో ఉన్న ఒక నాయకురాలికి ఆర్థికపరమైన ఆరోపణలు రావడంఅనేది అతి పెద్ద అవరోధం. తన నాయకత్వ లక్షణాలను మరింతగా నిరూపించుకోవాల్సిన తరుణంలో, ఇలాంటి న్యాయపరమైన చిక్కుల్లో కూరుకుపోవడం ఆమె కెరీర్‌కు ఊహించని బ్రేక్‌వేసింది. దీనికి తోడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంఆమె



కల్వకుంట్ల కవిత

సంక్షోభాన్ని రెట్టింపు చేసింది. అధికారంలో ఉన్నప్పుడు వెన్నంటి నడిచిన వారు, పదవులు అనుభవించిన వారు సంక్షోభ సమయంలో దూరంజరగడం లేదా మౌనం వహించడం రాజకీయాల్లో సహజమే. ఆ కఠినవాస్తవాన్ని ఇప్పుడు ఆమె స్వయంగా అనుభవిస్తున్నారు. ప్రస్తుత తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ పథకాలతో ప్రజల్లో బలం పెంచుకునే ప్రయత్నం చేస్తుం డగా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇక్కడ ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ రెండు జాతీయ పార్టీలమధ్య, బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకునేందుకు ఆపసోపాలు పడుతోంది. ఇలాంటి సంక్లిష్టమైన తరుణంలో, కవిత తన వ్యక్తిగత రాజకీయ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కత్తిమీద సాము లాంటిదే. ఆమెముందున్న దారి పూలపాన్పు కాదు, పక్కా పద్మవ్యూహం.ప్రస్తుత పరిస్థితుల్లో ఆమె ప్రాధాన్యత అంతా క్రియాశీలక రాజకీయాల కంటే ముందు, తన చుట్టూ బిగుసుకున్న న్యాయపరమైన ఉచ్చునుంచి సురక్షితంగా బయట పడటం పైనే ఉండకతప్పదు. కోర్టుకేసుల నుంచి క్లీన్‌చిట్ సాధించకుండా, మళ్లీ పాత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పూర్వవైభవం సాధించడం అనేదిఆచరణాత్మకంగాఅసాధ్యం. తెలంగాణ ఉద్యమ సమయంలో సాధించిన సానుభూతి ఇప్పుడు ఆమెకు శాశ్వతరక్షణ కవచంగా నిలిచే అవకాశం లేదు.ఎందుకంటే, నేటి ఓటర్లుగతాన్ని పక్కనపెట్టి, ప్రస్తుత వాస్తవాల ఆధారంగా, జవాబుదారీతనం ఆధారంగా నాయకులను అంచనా వేస్తున్నారు. అయితే, ఇంతటి సంక్షోభం ఆమె రాజకీయ జీవితానికి ముగింపు అని భావిస్తే అది విశ్లేషకుల పొరపాటే అవుతుంది. నిజానికి, ఒక నాయకుడి అసలైనసామర్థ్యం అధికారంలో ఉన్నప్పుడు కాదు, అధికారానికి దూరమైనప్పుడు, ఇలాంటి కష్టకాలంలోనే బయటపడుతుంది.కవిత ముందు ఇప్పుడు ఒక స్పష్టమైన లక్ష్యముంది. గత వైభవం మీద ఆధారపడకుండా, వాస్తవాలను అంగీక రించి, కొత్త రాజకీయ వ్యూహాలతో ఆమె అడుగులు వేయా ల్సి ఉంటుంది. న్యాయపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదు ర్కొంటూనే, చెదిరిపోయిన పార్టీ కేడర్‌ను తిరిగి కూడగట్టు కుని, ప్రతిపక్షంలో ఒక బలమైన గొంతుకగా తనను తాను పునరావిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. ఆమె తనలో ని పాత ఉద్యమకారిణిని మళ్లీ మేల్కొల్పి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తే, భవిష్యత్తులో మరింత పరిణతి చెందిన, రాటుదేలిన నాయకురాలిగా మారే అవకాశం మెండుగా ఉంది. రాజకీయాల్లో ఎవరూ శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు, అలాగే శాశ్వత పరాజయాలు కూడా ఉండవు. ఇది ఆమెకు కేవలం అగ్నిపరీక్ష మాత్రమే కాదు, భవిష్యత్ రాజకీయ ప్రస్థానానికి సరికొత్త పునాది వేసుకునే ఒక గొప్ప అవకాశం. ఈపద్మవ్యూహాన్ని ఆమె ఎలా ఛేదిస్తారు,ఎలాంటి పోరాట పటిమను ప్రదర్శిస్తారు అనే దానిపైనే తెలంగాణ

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఎపి


ఎపిలో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర

- రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్‌గా ఎపి నిలవబోతోంది
- మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి
- బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం
- రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్ షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రం లోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్‌లో బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, శాశ్వత అయస్కాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లా డుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడి దారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణ యాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.
ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను

# తిరుమల సమాచారం

## నకిలీ వెబ్‌సైట్లతో అప్రమత్తంగా ఉండాలి

### - అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుకింగ్స్ చేయాలి



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ధార్మిక సంస్థ టిటిడి నిర్వహించే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే తిరుమలలో వసతి, దర్శనం సౌకర్యం పొందాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. తిరుమలలో గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై టిటిడి అప్రమత్తమైంది. కేరళకు చెందిన భక్తుడు సి.కె. సురేష్ బాబు తిరుమలలో "కర్ణాటక ప్రవాసి సౌధ" పేరుతో గదులు ఏర్పాటు చేస్తామని చెప్పిన వ్యక్తి చేత మోసపోయిన ఘటనపై ప్రభుత్వానికి ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో టిటిడి విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, టిటిడి పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించారు. గూగుల్ సెర్చ్‌లలో ఈ నకిలీ వెబ్‌సైట్లు కనిపిస్తూ, భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తేలింది. దీంతో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు టిటిడి ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. టిటిడి చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయడం జరిగింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను 'టిటిడి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్' ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## 3న అన్నప్రసాద వితరణ కేంద్రాల మూసివేత



తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం తిరుమల, తిరుపతి, తిరుచానూరు లోని టిటిడి ఆధ్వర్యంలోని అన్నప్రసాద వితరణ కేంద్రాలను మూసివేయనున్నారు. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్స్‌లో ఉన్న ఎస్వీ నిత్య అన్నప్రసాద భవనం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఉద్యోగుల క్యాంటీన్, పద్మావతి విశ్రాంతి భవనంలోని క్యాంటీన్, అలాగే శ్రీనివాసం, విష్ణునివాసం వసతి సముదాయాల్లో భక్తులకు అందించే ఉచిత అన్నప్రసాద వితరణను తాత్కాలికంగా నిలిపివేస్తారు. అంతేగాక తిరుపతిలో ప్రభుత్వ వైద్యశాలలు, వివిధ ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులు, వారి సంరక్షకులకు అందించే అన్నప్రసాదాలను ముందస్తుగా పంపిణీ చేయనున్నారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, ఇతర ప్రాంతాల్లో ఫుడ్‌కౌంటర్లను మూసివేసి భక్తులకు పులిహోర వితరణ చేస్తారు.

## 2నుండి ఆన్‌లైన్‌లో వస్త్రాల వేలం

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన, పాక్షికంగా దెబ్బతిన్న (287) లాట్ల ఆర్ట్ సిల్క్ చీరలు, హాఫ్ సారీస్, సిల్క్ చీరలు ఆర్డినరీ చీరలు ఆన్‌లైన్‌లో టిటిడి వేలం వేయనుంది. మార్చి 2వ తేదీ నుండి 9 తేదీ వరకు టిటిడి ఆన్‌లైన్‌లో ఇఎ ఐడి ఎన్‌ఓఎస్ 25597 నుండి 25602, 25604 నుండి 25609 ద్వారా ఈ వేలం వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అయిన ఆసక్తి కల్గిన బిడ్డర్లు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు) ఎఇఒ (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో 0877 2264429 / 9959988470 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని సూచించారు.


## 'వెంకటపతి విద్యా దీవెన'తో సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ



తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పేద, వెనుకబడిన వర్గాల యువత రాష్ట్ర, కేంద్ర సివిల్ సర్వీసుల్లో ప్రవేశించేందుకు ఉచితంగా మూడు సంవత్సరాలపాటు కోచింగ్ అందించనున్న 'వెంకటపతి విద్యా దీవెన' అందరూ వినియోగించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తూ బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పారా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిదులు భాగవతుల రవికుమార్, చెన్ను రమేష్, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మయ్య గ్రూప్ సంస్థల గౌరవ ఛైర్మన్ డాక్టర్ పి.వి. లక్ష్మయ్య, ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మార్గదర్శకత్వంలో సివిల్స్ పరీక్షలు రాసినట్లు సిఎండి శివశంకర్ తెలిపారు. వ్యక్తిత్వం, పేదల పట్ల ఉన్న మక్కువ, సమాజ సేవా దృక్పథాన్ని వివరించారు. కార్యక్రమంపై ఎటువంటి అపోహలు లేకుండా ఉండేందుకు అనేక ప్రశ్నలు అడిగి స్పష్టత పొందారు. డాక్టర్ లక్ష్మయ్య ప్రతీ ప్రశ్నకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం యువతీ యువకులకు కలిపి మొత్తం 200 మందికి అందించబడుతుందన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలోని పిపిఆర్ ఎడ్యుకేషన్ సిటీలో బాలురకు పరీక్ష కేంద్రంగా, బాలికలకు సిబిఆర్ ఎడ్యుకేషన్ సిటీ, కేతన కొండ విజయవాడలో పరీక్షాకేంద్రం ఉంటుందాన్నరు. బాలురు దరఖాస్తులకు మార్చి 31 తుది గడువుగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 5న జరుగుతుంది. బాలికలకు దరఖాస్తుల చివరి తేదీ మార్చి 10, ప్రవేశ పరీక్ష మార్చి 15న ఉంటుందన్నారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో చేరలేని పేద సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరారు. నమోదుకోసం 78420 54669కు మెసేజ్ చేయాలన్నారు.

## జెఇఇ మెయిన్ బిలో ఎపి టాపర్‌గా తిరుమల విద్యార్థి హర్షాదిత్య

### తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బి ఆర్క్, బి ప్లానింగ్ జనవరి సెషన్ ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులోని తిరుమల ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థి ఆంధ్రప్రదేశ్ టాపర్‌గా నిలిచారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.
బి ప్లానింగ్ విభాగంలో పైలా హర్షాదిత్య 99.95 పర్సంటైల్ సాధించి ఆంధ్రప్రదేశ్ టాపర్ గా నిలిచాడని, గొల్లా ప్రభవ్ తేజ 99.92 పర్సంటైల్, గన్నమనీడి వాత్సల్య 99.57 పర్సంటైల్, గెడ్డం రాజ నవీన్ తేజ 99.42 పర్సంటైల్, లాగుడు నిఖిల్ 99.16 పర్సంటైల్ సాధించారని ఆయన తెలిపారు. 95 పర్సంటైల్ పైన 51 మంది, 90 పర్సంటైల్ పైన 123 మంది విద్యార్థులు సాధించారని ఆయన అన్నారు. ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వీ.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ



శ్రీకాకుళం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ భరోసా కల్పించారు. డయేరియా ప్రబలిన దమ్మలవీధి, కంద్రవీధిలోని బాధిత కుటుంబాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్‌లతో బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన మండల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు తమ సమస్యలను మంత్రికి వివరించారు. డయేరియాతో బాధపడుతున్న దమ్మలవీధి గోల్కొండ వీధికి చెందిన కెల్లి రమణమ్మను పరామర్శించి వాంతులు విరేచనాలు అవుతున్నాయా లేదా అని అడుగగా తగ్గినట్లు రమణమ్మ చెప్పారు. ఆరోగ్యం బాగుందా లేదా అని మంత్రి అడుగగా ప్రస్తుతం బాగానే ఉన్నట్లు రమణమ్మ మంత్రికి వివరించారు. వేడి చేసిన నీటిని మాత్రమే త్రాగాలని మంత్రి సూచించారు. ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని, అధైర్యం పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్ సస్పెన్షన్:** శ్రీకాకుళం నగర కార్పోరేషన్ పరిధిలో డయేరియా ప్రబలడంతో ఒకరు మృతి చెందినట్లు అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం ఇందుకు కార్పోరేషన్ కమిషనర్ హనుమంతు కూర్మారావుపై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు.

# కూతుర్ని చంపేసింది!

- తిరుపతిలో దారుణ ఘటన
- పోలీసుల విచారణలో వెలుగులోకి ఆసక్తికర విషయాలు

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తప్రతినిధి: వివాహేతర సంబంధం చివరకు నవమాసాలు మోసి కన్నపేగును కూడా దారుణంగా చిదిమేసింది. అల్లారుముద్దుగా ఓలలాడించి అన్నంతిని పించాల్సిన చేతులతోనే దారుణంగా హత్యచేసి ఆపై ఏమీతెలియనట్లు బుకాయించింది. అమ్మమ్మ ఫిర్యాదుతో ఈ విషాద ఘటనను తిరుపతి తూర్పుపోలీసులు తమదైన శైలిలో చేధించి వెలుగు లోకి తీసుకువచ్చారు. తూర్పు పోలీసుల వివరాల మేరకు ఆటోనగర్‌లో నివాసముంటున్న నాగ రత్నమ్మకు రంగాతో వివాహమైంది. వీరికి ఆశాలత(19) ఉంది. ఆమెకు రాజేశ్‌తో వివాహమైంది. దుర్గ రెండున్నరేళ్ళ పాప ఉంది. కొంత కాలం క్రిందట కుటుంబ కారణాలతో భర్తతో విడిపోయిన ఆశాలత తిరుపతి పోస్టల్ కాలనీలో నివసిస్తోంది. కొంతకాలం క్రిందట ఆమెకు ఏర్పేడు మండలం చెన్నంపల్లికి చెందిన రెడ్డికుమార్‌తో పరిచయం ఏర్పడింది. అది సహజీవనానికి దారి తీసింది. అతనిని పెళ్లి చేసుకోవాలని ఆశాలత నిర్ణయించుకుంది. తమకు చిన్నారి అడ్డుగా ఉంటుందని, తన కొత్త జీవితానికి దుర్గ అడ్డంకిగా మారుతుందని భావించి అమానుష నిర్ణయం తీసుకుంది. ఆపై ఏమీ తెలియనట్లు ఎరిగింది. ఈ విషయం తెలుసుకున్న అమ్మమ్మ నాగరత్నమ్మ మనవరాలి గురించి ఆరా తీసింది. అయితే మనవరాలు కనబడుటలేదని నాగరత్నమ్మ ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన ఈస్ట్ పోలీసులు అనుమా నంతో తల్లి ఆశాలతను అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. పోలీసుల విచారణలో కూతురిని హత్య చేసి, స్వర్ణముఖి నది సమీపంలో పాతిపెట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించింది. దీంతో ఆమెను తూర్పు పోలీసులు లోతుగా విచారణ చేశారు. కేవలం వివాహేతర సంబంధం అడ్డుకావడంతోనే కన్నకూతురిని హతమార్చిందని తేలింది. ఈ దారుణ ఘటన వెలుగుచూడటంతో సమాజంలో మహిళలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రియుడి వ్యామోహంలో పడి చిన్నారిని ప్రాణం తీసిన తల్లికి తగిన శాస్తిచేయాలని, కఠినంగా శిక్షించాలని మహిళలు డిమాండ్ చేశారు. తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, సిఐ శ్రీనివాసులు ఈ కేసును మరింతగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ విషాదఘటనకు కారణమైన రెడ్డికుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వైద్యులు మానవత దృక్పథాన్ని కలిగి ఉండాలి

## గవర్నర్ అబ్దుల్ నజీర్



వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: వైద్యులు తప్పనిసరిగా మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గం, ప్రత్తిపాడు మండలంలోని కొండ్రుపాడు గ్రామ పరిధిలో ఉన్న కాటూరి మెడికల్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. కాటూరి మెడికల్ కళాశాలను అద్భుతంగా నిర్మించారని, ఇక్కడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మాదిరిగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. పేద, ధనిక అనే ఇద్దరు రోగులు ఉంటారని వైద్యం కోసం ధనవంతులు డబ్బు చెల్లిస్తే, పేదలు ప్రార్థనలు చేస్తారని పేర్కొన్నారు. ఏఐ అనేది వైద్య వృత్తిలోకి ప్రవేశించిందని, నైతిక విలువలు, బాధ్యతలతో ఏఐని వైద్య రంగంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. వారందరూ జీవితకాలం కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉండాలని పేర్కొన్నారు.
కాటూరి మెడికల్ కళాశాలలో వేలాదిమంది వైద్యులను తయారు చేసి సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. ప్రాణం పోసేవాడు దేవుడైతే, ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు అన్నారు.
వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారని, అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని తెలియజేశారు. అన్ని వృత్తుల్లో కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని చెప్పారు. గుండె చికిత్స ఆపరేషన్ థియేటర్‌ను గవర్నర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇక్కడి క్యాథ్ ల్యాబ్ అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నందుకు మెడికల్ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతి గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కాటూరి మెడికల్ కళాశాల యాజమాన్యం మెమొండో, శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులకు గవర్నర్ తన చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఛైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ స్వైర రావు, సూపరిండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్, మెడికల్ కళాశాల డీన్ డాక్టర్ చల్లా మోహన్రావు హెచ్వోడీలు, అధ్యాపకులు, మెడిసిన్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# భక్తితో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయి

## శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ సిఎం వైఎస్ జగన్



వేంపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భక్తి మార్గం ద్వారా శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందుతాయని వైఎస్‌ఆర్సీపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ బుధవారం నందిపల్లిలో వెలసిన నూతన విగ్రహా ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితుల నేతృత్వంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుందని, దేవాలయాలు సంస్కృతి, సంప్రదాయల ప్రతికలని వెల్లడించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకీ నిదర్శనమన్నారు. నందీశ్వరుడి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి, కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వేంపల్లె మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, శ్రీనందీశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, ఇతరత్రా ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు

## ఎసిబి వలలో చిక్కిన రూరల్

# సిఐపై మరో కేసు

పులివెందుల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రెండు లక్షలు డిమాండ్ చేసి ఎసిబి వలలో చిక్కిన పులివెందుల రూరల్ సిఐ ఎస్వీ రమణపై ఎక్సైజ్ శాఖ పోలీసు అధికారులు మరో కేసు నమోదు చేశారు. సింహాద్రిపురంలో మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ కేసుకు సంబంధించి మోటార్ బైక్ విక్రయదారుడైన అనంతపురం జిల్లా కదిరికి చెందిన వెంకట బాలాజీ కన్సల్టెన్సీ నిర్వహకుడు బ్రహ్మం వద్ద నుండి ఈనెల 23న సింహాద్రిపురం ఎస్.ఐ అనిల్ కుమార్ రూ.1.50 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డి.ఎస్పీ సీతారామారావు ఆధ్వర్యంలో రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేసిన విషయం విధితమే. ఈ కేసులో సి.ఐ ఎస్వీరమణ ఇంట్లో నిర్వహించిన సోదాల్లో 20 తులాల బంగారు ఆభరణాలు, విలువైన గృహోపకరణాలు, విలువైన ఆస్తి పత్రాలు, 59 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నంద్యాలలో డూప్లెక్స్ ఇళ్లు వున్నట్లు గుర్తించారు. కీలక ఆధారాలను ఏ.సి.బి అధికారులు సేకరించారు. సిఐ ఇంట్లో నుంచి పత్రాలు తీసుకెళ్తున్న హోంగార్డును అదుపులో తీసుకున్నారు. అతని వద్ద పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సి.ఐ ఎస్వీ రమణ ఇంట్లో 59 మద్యం బాటిళ్లు లభించడంతో ఎక్సైజ్ శాఖ తరపున కేసు నమోదు చేసినట్లు పులివెందుల ఎక్సైజ్ సి.ఐ చెన్నారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశామని సి.ఐ చెన్నారెడ్డి తెలిపారు.



# 'సేవ్ పునర్వికా' సక్సెస్

- చికిత్సకు అవసరమైన డబ్బు వచ్చినట్లే... ఇక ఎవరూ విరాళాలు ఇవ్వొద్దు
- తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించే చాన్స్
- కర్నూలులో పోలీసులను కలిసిన పాప తండ్రి సురేష్

కర్నూలు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: పసిపాప ప్రాణం కాపాడే ఆపరేషన్ 'సేవ్ పునర్విక' కార్యక్రమం సక్సెస్ అయ్యింది. తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల వరకు దాతలు స్పందించారు. ఎందరో దాతలు వారికి తోచిన సహాయం అందించారు. పాప చికిత్సకు అవసరమైన డబ్బు సమకూరింది. ఆసుపత్రిలో ఉన్న చిన్నారి పునర్వికకు అవసరమైన రూ.16 కోట్ల విలువచేసే జోల్‌జెన్ స్మా ఇంజక్షన్ అందించనున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి సురేష్ కర్నూల్‌కి వచ్చారు. చికిత్సకు, విదేశాల నుంచి మందుల కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పనుల్లో అధికారులను కలిశారు. అదే క్రమంలో పోలీస్ అధికారులను కలిసి పాప చికిత్సకు సేకరించిన విరాళాలపై వివరణ ఇచ్చారు. అంతేగాక తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరిస్తుండడంతో విరాళాలు ఇవ్వడం ఆపేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రకటించినట్లు పోలీసులకు చెప్పారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె పేరు పునర్వికశ్రీ. 2025 మే 12న జన్మించింది. ఆ చిన్నారి ఆరు నెలలైనా తన శరీరాన్ని కదిలించలేకపోయేది. తల్లిదండ్రులు వెంటనే కర్నూలులోని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చిన్నారిని పరీక్షించిన డాక్టర్లు.. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని చెప్పారు. ఈ సమస్య ఉన్నవారి వెన్నెముకలోని కణాలు దెబ్బతిని కండరాల బలహీనత, క్షీణత ఉంటుంది. అందుకే ఆ పాప తన శరీరాన్ని కదిలించలేకపోయింది. ఈ వ్యాధికి సంబంధించి ఒకే ఒక్కసారి జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని విలువ అక్షరాలా రూ.16 కోట్లు. చిన్నారి పునర్వికశ్రీ తండ్రి సురేశ్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న షాపులో సెలూన్ నిర్వహించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి కనీసం వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి. ఏకంగా రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం కష్టమైన పని. పాపం ఆ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. సురేష్ దంపతులు పాపను బతికించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిని కలిసి సహాయం కోరారు. ఆమె పిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50 లక్షలు సహాయం తెప్పించింది. మంత్రి టిజి భరత్‌ను కలిసి సాయం చేయమని కోరగా ఆయన సాయం కోసం ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అమరావతికి వెళ్లి అధికారుల్ని కూడా కలిసి తమ బిడ్డను బతికించేందుకు సాయం చేయమని అడిగారు. అలాగే ఫండ్ రైజింగ్ కూడా చేశారు. అలా కొంత డబ్బు వచ్చింది. పునర్వికకు వచ్చిన కష్టం గురించి తెలిసి తెలుగు రాష్ట్రాలకు చెందిన సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లు చలించిపోయారు. అందరూ కలిసి సేవ్ పునర్విక పేరుతో ఫండ్ కలెక్ట్ చేసేందుకు క్యాంపెయిన్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సేవ్ పునర్విక పేరుతో హ్యాష్‌ట్యాగ్ వైరల్ అయ్యింది. పెద్ద వాళ్ల నుంచి స్కూల్ పిల్లల వరకు అందరూ తమకు తోచిన సాయం చేశారు. తన కూతురి ప్రాణాలు కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది చేస్తున్న ప్రయత్నాన్ని చూసి పునర్విక తండ్రి సురేష్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం పాప వైద్యానికి అవసరమైన డబ్బు దాతల నుంచి వచ్చిందని సురేష్ ప్రకటించారు. కాగా సేవ్ పునర్విక పేరుతో తప్పుడు వ్యక్తులు ఫండ్ రైజింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున సేవ్ పునర్విక ఫండ్ రైజింగ్‌ను ఆపేయాలని తాను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశానని వివరించారు. ఏది ఏమైనా తన పాప చికిత్స కోసం సహకరించిన అందరికీ ఆయన పాదాభివందనాలు తెలియజేశారు.

# ఎపి పర్యాటకానికి మహర్దశ

● పారిశ్రామిక హోదా కల్పన ●18 నెలల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడులు ● కేంద్ర పథకాల ద్వారా రూ.429.06 కోట్లు మంజూరు ● రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక సర్క్యూట్‌లు, హోమ్ స్టేలు ఏర్పాటు ● శాసనమండలిలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలిచ్చిన మంత్రి ● విపక్ష సభ్యుల తీరుపై మంత్రి దుర్గేష్ ఆగ్రహం ● పర్యాటక శాఖ వివరాలు పారదర్శకంగా పబ్లిక్ డొమైన్‌లో ఉంచామని వివరణ ● సరైన డిపిఆర్, బ్రాండింగ్ కంపెనీలతో వస్తే పారిశ్రామికవేత్తలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తద్వారా భారీస్థాయిలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. బుధవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన, స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 39,264 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించడం వల్ల గత 18 నెలల్లోనే రూ.20,088 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, ఇది ఒక విప్లవాత్మక మార్పు అని అభివర్ణించారు. ఇందులో రూ.9,445 కోట్లతో సుమారు 7,348 గదుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో పర్యాటక రంగంలో వినూత్న మార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామన్నారు. అంతర్జాతీయ వేదికలపై ఏపి బ్రాండ్‌ను పెంపొందించేందుకు కృషి చేశామన్నారు. తద్వారా పర్యాటక రంగంలో పెట్టుబడుల వెల్లువల వచ్చాయని వివరించారు. ముఖ్యంగా సివిల్ సమ్మిట్‌లో పెద్దఎత్తున ఎంఓయూలు కుదుర్చుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని పిల్‌గ్రిమేజ్ రెజువనేషన్ అండ్ స్పిరుచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్(ప్రసాద్), స్వదేశీ దర్శన్ 2.0, ఛాలెంజ్ బేస్ట్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (సిబిడిడి), స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్స్ (శాస్కి) తదితర పథకాల కింద రాష్ట్రానికి రూ.429.06 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి దుర్గేష్ వివరించారు. శాస్కి ద్వారా అఖండ గోదావరికి రూ.94.44 కోట్లు, గ్రాండ్ క్యానియన్ ఆఫ్ ఇండియా అయిన గండికోట అభివృద్ధికి రూ.77.91 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు, అరకులోయ బొర్రా గుహల ఎక్స్ పీరియన్స్ సెంటర్ అభివృద్ధికి రూ.29.88 కోట్లు, సిబిడిడి ద్వారా అహోబిలం అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రపంచస్థాయి బౌద్ధమ్యూజియంగా నాగార్జునసాగర్ బౌద్ధ వారసత్వ కేంద్రాల అభివృద్ధికి రూ.25 కోట్లు, ప్రసాద్ ద్వారా అన్నవరం, సింహాచలం వరహాలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాల్లో నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.54.04 కోట్లు మంజూరు అయ్యాయని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయని వివరించారు.

### కొత్త ప్రతిపాదనలు - పర్యాటక సర్క్యూట్లు

ఇప్పటికే కేంద్రానికి మరిన్ని ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రసాద్ పథకం క్రింద గుంటూరు జిల్లాలో మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, శ్రీకాకుళం జిల్లాలో శ్రీకూర్మం, అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, శ్రీ గృహమల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి, తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని వివరించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద మచిలీపట్నం బీచ్ ను వైబ్రంట్ బీచ్ గా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామన్నారు. ఇవి కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్‌ను కలిసి డీపీఆర్‌లు అందించామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ విశాఖ-అరకు, విశాఖ- సింహాచలం -అరసవిల్లి, రాజమహేంద్రవరం సర్క్యూట్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ప్రత్యేక సర్క్యూట్, అమరావతి, తిరుపతిలలో వివిధ రకాల సర్క్యూట్ లు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

కోనసీమలో హోమ్‌స్టే పాలసీ తీసుకొచ్చి హోమ్ స్టేలను పెంపొందిస్తున్నామన్నారు.

### పారదర్శకత - పెట్టుబడిదారులకు ఆహ్వానం

పర్యాటక ప్రాజెక్టుల కోసం అందుబాటులో ఉన్న భూముల వివరాలను (సర్వే నంబర్లతో సహా) పర్యాటక శాఖ వెబ్‌సైట్‌లో బహిరంగంగా ఉంచామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిబంధనల ప్రకారం డిపిఆర్‌లతో, బ్రాండింగ్ కంపెనీతో వస్తే ఇన్వెస్టర్లకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇవేవీ తెలుసుకోకుండా కొందరు సభ్యులు పర్యాటక శాఖపై నిందలు వేయడం తగదన్నారు. దరఖాస్తు చేసుకునే ఉద్దేశముంటే పారిశ్రామికవేత్తలకు సహకరించేందుకు తాము సిద్ధమన్నారు. ఈ సందర్భంగా అధికారుల స్పందనపై కొందరు శాసన మండలి సభ్యులు లేవనెత్తిన అంశాలపై స్పందిస్తూ విధి నిర్వహణలో నిరక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తో పాటు మంత్రి అచ్చెన్నాయుడు కూడా స్పష్టం చేశారు. శాసనమండలి సభ్యులు సత్యదూరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. అటవీ, పర్యాటక, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ శాఖల మధ్య సమన్వయం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో సిఎం చంద్రబాబునాయుడు ఏర్పాటు



## అలిగి వచ్చిన బాలుడు... సురక్షితంగా అప్పగింత

తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి వచ్చిన బాలుడ్ని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద టిటిడి భద్రతా సిబ్బంది గుర్తించి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తెలంగాణ ఘట్‌కేసర్‌కి చెందిన లావేటి రఘునందన్, మానస దంపతుల కుమారుడు లావేటి సుజిత్ కుమార్ ఈనెల 14న ఇంటి నుంచి పారిపోయి తిరుపతికి చేరుకున్నాడు. అలిపిరి చెక్‌పాయింట్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆ బాలుడిని గమనించిన టిటిడి భద్రతా సిబ్బంది అక్కున చేర్చుకున్నారు. వెంటనే బాలుడ్ని పలకరించి వివరాలను సేకరించారు. ఆపై ఆతని తల్లిదండ్రులను సంప్రదించి సమాచారం అందించారు. బుధవారం ఉదయం తిరుపతికి చేరుకున్న తల్లిదండ్రులకు బాలుడ్ని సురక్షితంగా అప్పగించారు. తమ కుమారుడు క్షేమంగా దొరకడంతో సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు టిటిడి అలిపిరి ఎవిఎస్ఓ రమేష్‌కృష్ణ, భద్రతా సిబ్బందికి



కాపులపై ప్రేమ ఉంటే అంబటి రాంబాబును

## సిఎం అభ్యర్థిగా ప్రకటించాలి

● జనసేన నేత కిరణ్ రాయల్ సవాల్

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: కాపులపై వైసిపి అధినేత జగన్‌కు ప్రేమ ఉంటే అంబటి రాంబాబును వైసిపి అధ్యక్షుడిగా ప్రకటించాలని, లేకుంటే ఆ పార్టీ తరఫున సిఎం అభ్యర్థిగా అయినా ప్రకటించే దమ్ము జగన్‌కు ఉందా అని తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ సవాల్ విసిరారు. బుధవారం తిరుపతిలో జనసేన ఉద్యమ పోస్టర్‌ను ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ జనసేన. జనసేనాని తీసుకునే ప్రతి నిర్ణయాన్ని కార్యకర్తలు ఉద్యమంగా తీసుకుంటున్నారు. ఇప్పటికే 16 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని, రేపటి నుంచి జనసేన సభ్యత్వం పండుగలా కొనసాగుతుందని తెలిపారు. కాపుల్లో కుంపటి రాజేసి జగన్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కల్తీ నెయ్యి విషయంలో డిప్యూటీ సిఎం అసెంబ్లీలో స్పష్టంగా మాట్లాడారని, ఆయన మనోవేదనను రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు.

## మహిళా ప్రయాణికుల సంఖ్య 65శాతానికి పెరిగింది

● 47 కోట్ల ఉచిత ప్రయాణాలు ● రూ.1660 కోట్ల సబ్సిడీ ● మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిలో మహిళా ప్రయాణికుల సంఖ్య 65శాతంకి పెరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పునరుద్ఘాటించారు. అసెంబ్లీలో బడ్జెట్ డిమాండ్‌పై చర్చలో మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత ప్రయాణంపై క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రవాణా శాఖలో ఆటోమేషన్-ఎడిటీటీ. ఎటీఎస్‌లను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో 15-08-2025న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సిటి ఆర్డినరీ, సిటి ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు సహా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు 47 కోట్ల ప్రయాణాలు జరగగా, రూ.1660 కోట్ల సబ్సిడీ ప్రభుత్వం భరించిందన్నారు. ఈ పథకం అమలుతో మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 65కు పెరిగిందని, రోజుకు సగటున 25 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా 2025-26లో 2,90,669 మంది డ్రైవర్లకు రూ.436 కోట్లు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. డోన్ (కర్నూలు), దర్శి (ప్రకాశం)లలో డ్రైవర్ల శిక్షణ పరిశోధన సంస్థలు (ఐడిటిఆర్) నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విశాఖ పట్నం గంభీరంలో రూ.16.50 కోట్లతో ఐసి సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పిఎంఈ బస్ సేవ ద్వారా 750 కొత్త బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, సిఎన్‌జి, ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

## పరిశ్రమల కాలుష్యంపై చర్యలు తీసుకోండి

● అసెంబ్లీలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్‌ల చొరవతో పరిశ్రమలు భారీగా వచ్చాయి. అయితే ఆ పరిశ్రమల కాలుష్యంతో ప్రజలు రోగాల పాలౌతున్నారు. పలువురు కిడ్నీవ్యాధులతో సతమతమౌతున్నారు. ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి శాసన సభలో సభ దృష్టికి తెచ్చారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమలు, కంపెనీలు తమ పరిశ్రమలను స్థాపించుకుంటున్నాయి. కానీ యువతకు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. ఉద్యోగాలన్నీ పొరుగు రాష్ట్రాల వారికి అందిస్తూ మా యువతను నిర్లక్ష్యం చేస్తున్నారని రాబోవు రోజుల్లో పరిశ్రమల్లో స్థానికులకు సంబంధించిన స్పష్టమైన ప్రణాళిక రూపొం దించాలని స్థానిక యువకులకు ఇన్ని ఉద్యోగాలని ప్రణాళిక రూపొందించాలని సుధీర్‌రెడ్డి కోరారు. పరిశ్రమల వల్ల కాలుష్యం పెరిగిపోతుంది. దీనివల్ల తొట్టంబేడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. అయితే వాతావరణ కాలుష్య శాఖకు తాను పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని సభ దృష్టికి తెచ్చారు. కాబట్టి స్పష్టమైన ఆదేశాలు జారి చేయాలని కోరారు. పరిశ్రమలు గ్రామాల అభివృద్ధికి వినియోగించే సిఎస్ఆర్ నిధుల వినియోగం అగమ్యగోచరంగా ఉందని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. తమ నియోజకవర్గంలో 40 పరిశ్రమలుంటే వారు నిధులు ఎక్కడ వినియోగిస్తున్నారో అంతుపట్టడం లేదని సభ దృష్టికి తెచ్చారు. వారు ఎక్కడెక్కడ నిధులు వినియోగించారో వివరాలు తనకు కూడా ఇచ్చేలా చేయాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సభలో స్పీకర్ దృష్టికి తెచ్చారు.

## హైకోర్టులో సునీల్ నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ హైకోర్టులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ బుధవారం ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో సునీల్ నాయక్‌పై కేసు నమోదైంది. రఘురామ అరెస్ట్ సమయంలో ఏపీ సీఐడీ ఎస్పీగా ఆయన ఉన్నారు. రెండు రోజుల క్రితం సునీల్ నాయక్‌ను అరెస్ట్ చేసేందుకు ఎస్పీ దామోదర్ బిహార్ వెళ్లారు. ఈ క్రమంలోనే ట్రాన్సిట్ వారెంట్ ఇచ్చేందుకు నిరాకరించింది బిహార్ కోర్టు. దీంతో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు సునీల్ నాయక్. ముందస్తు బెయిల్ పిటిషన్ గురువారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## ఇంటర్న్‌షిప్‌పై యార్లగడ్డ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: చదువుకునే విద్యార్థులకు వృత్తినైపుణ్యాలను అందించేందుకు గానూ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం పక్కాగా నిర్వహించేందుకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ నేతృత్వంలో నలుగురు శాసనసభ్యులతో కమిటీ ఏర్పాటు చేస్తామని బుధవారం మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించారు. అంతకు ముందు శాసనసభలో యార్లగడ్డ మాట్లా డుతూ ఇంజనీరింగ్‌తో పాటు డిగ్రీ విద్యార్థులకు కళాశాల నుండి చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చే సమయానికి వారికి ఉద్యో గావకాశాలు కల్పించాలంటే సరైన నైపుణ్యశిక్షణ అవసరమన్నారు. ఇందుకోసం ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ చేసేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. ఇదే తరహాలో తాను కెడిసిసి చైర్మన్‌గా పనిచేసిన సమయంలో 120మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించటంతో వారిలో 40మందికి పైగా హైదరాబాద్‌లో ప్రముఖసంస్థల్లో ఉద్యోగాలు లభించాయని ఉదహరించారు. గన్నవరం మండలం కేసరపల్లిలో ఏఐ, డేటా సైన్స్, సర్వీస్‌నౌ వంటి భవిష్యత్ కోర్సులలో హెచ్‌సిఎల్ సహకారంతో నైపుణ్యశిక్షణ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఈశిక్షణా కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ చేతుల మీదుగా ప్రారంభిం చాలని యార్లగడ్డ కోరారు. యార్లగడ్డ ప్రస్తావించిన అంశాలకు మంత్రి లోకేష్ సమాధానం ఇస్తూ ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమం అన్నారు. కేవలం ప్రభుత్వం జిఓ ఇచ్చినంత మాత్రాన ప్రయోజనం లేదని దానిని సక్రమంగా నిర్వహించేలా మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తాను మూడు సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేసానని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహణపై యార్లగడ్డ నేత ృత్వంలో కమిటీ నియమించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసారు. ఈకమిటీ ఇంటర్న్‌షిప్ పై అధ్యయనం చేసి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని మంత్రి లోకేష్ సభలో కోరారు.

## తిరుమలలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకున్నది వైఎస్సారే!




విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డిదని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు తిరుమల అభివృద్ధి విషయంలో ఉదాశీనంగా వ్యవహరించిన తీరును ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. వైసిపి చేసిన తప్పులను తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆపాదించడంపై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు కూటమి ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేస్తూ, అసెంబ్లీ రికార్డుల నుంచి వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ హయాంలో ఏడు కొండలను రెండు కొండలు చేయాలని చూశారన్న విమర్శలను షర్మిల గట్టిగా తిప్పికొట్టారు. "జరిగిందంతా తప్పుడు ప్రచారమే. నాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబే బురద చల్లారు. వాస్తవానికి ఏడు కొండలు వెంకన్నవేనని 2007లో శాశ్వత జీవో ఇచ్చి చరిత్ర సృష్టించింది వైఎస్సార్" అని ఆమె గుర్తు చేశారు. తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత తన తండ్రిదేనని, లడ్డూకు 2009లో అంతర్జాతీయంగా పేటెంట్ రైట్స్ సాధించింది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. వైసిపి పాలనను, వైఎస్సార్ సంక్షేమ పాలనను ఒకటిగా చూడవద్దని షర్మిల హితవు పలికారు. "వైసిపి పాలన దోచుకుతినే పాలన అయితే, వైఎస్సార్ పాలన పేదల సంక్షేమ పాలన. వైసిపిలో అసలు వైఎస్సార్ లేనే లేడు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి ముమ్మాటికీ కాంగ్రెస్ మనిషి అని, కడవరకు కాంగ్రెస్‌లోనే బతికిన ఆయనను వ్యక్తిగతంగా దూషించడం చంద్రబాబుకు భావ్యం కాదన్నారు. వేద పండితుల కోసం ఆయుష్మాన్ భవ దళితుల కోసం దళిత గోవిందం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానేతను దేవుడిగా కొలుస్తారని అన్నారు.

### 40యేళ్ల కేసును పరిష్కరించిన లోకాయుక్త

## రైతుకు నష్టపరిహారం చెల్లింపు

కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: భూ సేకరణకు సంబంధించి 40 సంవత్సరాలు కాలం నాటి భూపరిహారం చెల్లింపుకు సంబంధించిన సమస్యను ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త పి.రజని పరిష్కరించారు. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, బొర్రపాలెంకు చెందిన కె.వి.ఎస్.సూర్యనారాయణ మూర్తికి చెందిన ఆర్.ఎస్.నెం.67/2లోని 0.76 ఎకరాల భూమిని ప్రభుత్వం ఎస్.కె.కె.వై.ఆర్. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సేకరించింది. ఆ మేరకు 1980 అక్టోబర్‌లో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ప్రకటించారు. సదరు భూమికి సంబంధించిన నష్టపరిహారం ఏలూరు సబ్ ఆర్డినేట్ జడ్జి కోర్టు మంజూరు చేసిన మొత్తాన్ని చెల్లించేందుకు సంబంధిత అధికారులు ఆసక్తి చూపలేదు. దీంతో బాధితులు 2022లో లోకాయుక్తను ఆశ్రయించారు. విచారణ అనంతరం ఉపలోకాయుక్త సంబంధిత అధికారులకు తక్షణ చర్యల కోసం ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ స్పందించారు. దీంతో ప్రభుత్వం జీవో ఆర్.టి. నెం.2338 తేది 25.08.2025 ద్వారా రూ.1,47,078/లు విడుదల చేసి బిల్లు మొత్తాన్ని ఫిర్యాదిదారుని ఖాతాలో జమ చేసింది. ఈ విషయంపై ఫిర్యాదుదారుడు లోకాయుక్త సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పౌరుల హక్కులను పరిరక్షించడానికి, పరిపాలనలో జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి, చాలా కాలంగా పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం విషయాలలో ఈ సంస్థ తన నిబద్ధతను ప్రదర్శిస్తుందని పి. రజనీ, ఉప లోకాయుక్త తెలియజేశారు.

### ట్రావెల్ ఎక్స్‌పో ఎస్ఎటిటిఎఫ్‌లో మెరిసిన

## ఎపి పర్యాటక రంగం



విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో న్యూఢిల్లీలోని యశోభూమిలో ఫిబ్రవరి 25 నుండి 27 వరకు జరుగుతున్న దక్షిణాసియాలోనే అతి పెద్ద ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్ (సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్)లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రతినిధుల బృందం చురుగ్గా పాల్గొన్నది. రాష్ట్ర పర్యాటక శాఖ తరపున డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పద్మారాణి, మార్కెటింగ్ మేనేజర్ రఫీక్ అహ్మద్ తదితర ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొని ఏపీ పర్యాటక రంగానికి సంబంధించిన విశేషాలను ప్రపంచ దేశాల ప్రతినిధులకు వివరించారు. ఏపీ పర్యాటక శాఖ స్టాళ్లలో రాష్ట్రంలోని ప్రముఖ ట్రావెల్, హాస్పిటాలిటీ సంస్థలు తమ సేవలను ప్రదర్శించాయి. ఇందులో విశాఖపట్నం నుండి ప్రవాసిన్, ట్రెక్ సమ్, హాలిడే వరల్డ్, రాడిసన్ బ్లు రిసార్ట్‌లు, తిరుపతి నుండి బృందావన్ హాలిడేస్, స్టార్ లెట్ స్యూట్, న్యూఢిల్లీ నుండి ఈజ్ మై ట్రిప్ తదితర ప్రముఖ సంస్థలు భాగస్వాములయ్యాయి. ప్రధానంగా రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లను నేషనల్, ఇంటర్నేషనల్ లెవల్ టూర్ ఆపరేటర్లతో అనుసంధానం చేయడం ద్వారా పర్యాటక నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం లక్ష్యంగా ఏపీ బృందం తమదైన ప్రదర్శన చేసింది. పర్యాటక శాఖ రూపొందించిన 2024-29 నూతన పర్యాటక పాలసీ గురించి ఇక్కడి ప్రతినిధులకు వివరించారు. రాబోయే రోజుల్లో ఏపీకి మరిన్ని విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఏపీ టూరిజాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై యుద్ధం!

- ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

-3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పివి టీకా

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళల్లో గర్భాశాయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్) నివారణ చర్యల్లో భాగంగా 14 సంవత్సరాలు నిండిన సుమారు 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్.పీ.వీ(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ ఇవ్వనున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 0.5 ఎంఎల్ వ్యాక్సిన్ ను ఇంజక్షన్ రూపంలో ఇస్తామని, తద్వారా హెచ్.పీ.వీ వైరస్ ద్వారా వచ్చే క్యాన్సర్ల నుంచి రక్షణ లభిస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1,683 ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. తొలివిడత కింద ఇప్పటికే కేంద్రం నుంచి 1,90,890 డోసుల వ్యాక్సిన్ రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. అవసరాలకు తగ్గట్లు వ్యాక్సిన్ కేంద్రం నుంచి రాష్ట్రానికి అందుతుందని తెలిపారు. ఈ నెల 28న ప్రధాని మోదీ రాజస్థాన్ లోని అజ్మీర్లో ఈ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, దీనికి అనుగుణంగా రాష్ట్రంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి తెలిపారు. వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమ ప్రారంభం, ఇతర ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ బుధవారం ఉన్నతస్థాయిలో సమీక్ష జరిపారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (నిల్వ) సదుపాయం కలిగిన 1,683 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే బాలికలకు వ్యాక్సిన్ అందిస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చేముందు అధికారులు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ ఇస్తారు. బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు సర్టిఫికేటు అందచేస్తారు. సుమారు 3 నెలలపాటు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుంది. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించిన వివరాలు యువిన్ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లో రియల్ టైం డేటా కింద నమోదుచేస్తారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెచ్.పీ.వీ వైరస్ క్యాన్సర్ల (టైప్ 6,11,16,18 ) ముప్పు దాదాపుగా తగ్గుతుంది. 14 ఏళ్లు నిండి 15 ఏళ్లలోపు కలిగిన బాలికలు రాష్ట్రంలో 3,45,377 మంది ఉన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల శాఖ నుంచి సేకరించిన సమాచారం ప్రకారం అత్యధికంగా కర్నూలు జిల్లాలో 23,957 మంది ఉన్నారు. తక్కువగా పోలవరం జిల్లాలో 2,777 మంది బాలికలు ఉన్నారు. 28 జిల్లాల్లో ఉన్న బాలికల సంఖ్యకు అనుగుణంగా వ్యాక్సిన్‌ను జిల్లాలకు పంపిణీ జరుగుతోంది.

### ఆయేషామీరా శరీర అవశేషాలకు

## రేపు అంత్యక్రియలు

గుంటూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బి ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్యోదంతం ముగింపు దశకు చేరుకుంది. 17 ఏళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత విజయవాడలోని సీబీఐ కోర్టు ఈ నెల 21 నకీలక ఆదేశాలు జారీ చేసింది. నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని సీబీఐ నివేదిక ఇవ్వడంతో కేసును ముగిస్తున్నట్లు న్యాయాధికారి అన్నపూర్ణ ప్రకటించారు. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన తుది నివేదికను కోర్టు ఆమోదించి కేసును అధికారికంగా క్లోజ్ చేసింది. గతంలో రీ పోస్టుమార్టం సమయంలో సేకరించి భద్రపరిచిన ఆయేషా మీరా శరీర అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని కోర్టు ఆదేశించింది.

ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తెనాలిలో ఆయేషా మీరా శరీర అవశేషాలకు మతపరమైన ఆచారాలతో అంత్యక్రియలు నిర్వహించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన భద్రత, వసతులు కల్పించాలని జిల్లా ఎస్పీ, తెనాలి రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే, ఈ మొత్తం ప్రక్రియను ప్రభుత్వ అధికారుల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించింది. 2007 డిసెంబరు 27 రాత్రి ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో తమ కూతురు ఆయేషా మీరా హత్యకు కారణమైన అసలు దోషులను శిక్షించ లేకపోయారని, సీబీఐ దర్యాప్తుపై తమకు సంతృప్తి లేదని ఆయేషా తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎపిఆర్ సెట్ ర్యాంక్ కార్డు విడుదల

తిరుపతి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ ఎపిఆర్ సెట్ 2024-25 ర్యాంక్ కార్డ్స్‌ను విడుదల చేశారు. అభ్యర్థుల కోసం పూర్తి వివరాలు ఉన్నత విద్యా మండలి అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచబడిందని ఎపి-ఆర్ సెట్ కన్వీనర్ ఆచార్య ఆర్.ఉష, కోకన్వీనర్ ఆచార్య జాన్ సుష్మ తెలిపారు. మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్:// సిఇటిఎస్.ఎపిఎస్‌హెచ్ఇ.ఎపి.జిఒవి.ఇన్/ఆర్‌సెట్ వెబ్‌సైట్ పరిశీలించాలని సూచించారు.

## ఉప లోకాయుక్త సిఫార్సుతో చర్యలు

### రామచంద్రపురం మున్సిపల్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు

కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేసిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవా లని ఆంధ్రప్రదేశ్ ఉపలోకయుక్త తాజా గా ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు అక్కడి అధికారులు చర్యలు ప్రారంభిం చారు. ఈ విషయంపై బుధవారం కర్నూల్‌లోని లోకాయుక్త సంస్థ వివ రాలు వెల్లడించింది. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం మునిసిపాలిటీ లో ఆస్తి అసెస్మెంట్లు, పన్ను వసూళ్లు, ఇంజనీరింగ్ పనుల అమలుకు సంబం ధించిన ప్రభుత్వ నిధుల దుర్వినియో గంపై లోకాయుక్తలో ఫిర్యాదు నమోదయింది. నమోదైన ఫిర్యాదు నెం. 102/ 2024/బి1పై ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త విచారించి ఉత్తర్వులు జారీ చేశారు. దుర్వినియోగమైన మున్సిపల్ నిధులను రికవరీ చేయాలని, బాధ్యు లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ జంపన శ్రీనివాస గౌడ్ ఫిర్యా దు దాఖలు చేశారు. విజిలెన్స్ విచా రణలో వెలుగులోకి వచ్చిన అంశాలు, తదుపరి శాఖాపరమైన విచారణల ఆధారంగా సంబంధిత మున్సిపల్ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ఆదేశించింది.

## చెవిరెడ్డి, సువర్ణరాజు పిటిషన్ల కొట్టివేత

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో నిందితులు, ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ పూర్వ ఎండీ వాసుదేవరెడ్డి, ఎక్సైజ్‌శాఖ ప్రత్యే అధికారి దొడ్డా వెంకట సత్యప్రసాద్‌లకు ముందస్తు బెయిలు ఇవ్వొద్దని, ఈ పిటిషన్లలో తమను ప్రతివాదిగా చేర్చుకొని వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలంటూ సహ నిందితుడు, వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మూడో పక్షం సువర్ణరాజు అనే వ్యక్తి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. వీరిరువురు దాఖలుచేసిన అనుబంధ పిటిషన్లకు విచారణార్హత లేదని స్పష్టంచేసింది. మరోవైపు వాసుదేవరెడ్డిని ఇప్పటికే సీఐడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో బెయిలు కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్ నిరర్థకమయ్యిందని హైకోర్టు పేర్కొంది. ఆయన పిటిషన్‌ను కొట్టేసింది. సత్యప్రసాద్‌ను అరెస్ట్ చేస్తారేమోనని, రక్షణ కల్పించాలని ఆయన తరపు న్యాయవాది అభ్యర్థించగా సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది మనుశర్మ స్పందిస్తూ తదుపరి విచారణలోపు ఏమీ జరగబోదని, అరెస్టు గురించి ఆందోళన అవసరం లేదన్నారు. ఈ వివరాలను న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి పరిగణనలోకి తీసుకున్నారు. సత్యప్రసాద్ ముందస్తు బెయిలు పిటిషన్‌పై విచారణను మార్చి 2కు వాయిదా వేశారు. ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

# ఇటు కల్తీ పాలు.. అటు కుళ్లిన ఆహారం

### రాజమండ్రి, అమలాపురంలో జనం బెంబేలు.. హోటళ్లను నిరంతరం తనిఖీ చేయాలని డిమాండ్

అమలాపురం, పిబ్రవరి25, ప్రభాతవార్త: రాజమండ్రిలో కల్తీ పాలతో ప్రాణాలకు ముప్పు రాగా ఇప్పుడు అమలాపురంలో కుళ్ళిన ఆహారం పెడుతున్న రెస్టారెంట్లు నిర్వాకంతో ప్రజలు హడలి పోతున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఓ హోటల్ కుళ్ళి వాసన వస్తున్న ఆహారం పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. అమలాపురంలో ఏబిసిడి ఫుడ్ కోర్ట్‌లో బిర్యాని తినడానికి వెళ్ళిన కస్టమర్లకు పాచిపోయి వాసన వస్తున్న ఆహారంని పెట్టారంటూ హోటల్ నిర్వాహుకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చికెన్ దమ్ బిర్యాని ఆర్డర్ చేసిన కస్టమర్‌కు పాచిపోయి వాసన వస్తున్న ఫుడ్ ఇచ్చారంటూ కస్టమర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కస్టమర్ ఇలాంటి ఫుడ్ ఇచ్చారేంటి అని అడగగా మార్చి ఇచ్చిన ఫుడ్ కూడా వాసన రావడంతో బిత్తరపోయిన కస్టమర్ సోషల్ మీడియాలో రచ్చ చేశారు. ఫ్రెండ్స్‌తోపాటు హోటల్‌కి వచ్చిన కస్టమర్ రెస్టారెంట్ నిర్వహణపై ఆగ్రహం చెందారు. పాచిపోయిన ఫుడ్ తిని అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యులు అంటూ కస్టమర్లు మండిపడ్డారు .ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కస్టమర్స్ డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అమలాపురం మున్సిపల్ కమిషనర్ హుటాహు టిన అధికారులతో హోటల్ తనిఖీ చేయించారు. వెంటనే హోటల్‌ను శానిటేషన్ ఇన్స్పెక్టర్‌తో కమీషనర్ నిర్మల్ కుమార్ తనిఖీ చేయించారు. హోటల్‌లో శానిటేషన్ సరిగ్గా లేకపోవ దంతో మున్సిపల్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఫుడ్ నాణ్యతపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలియ జేశారు. గతంలోనూ అమలాపురంలో వేరే ఒక హోటల్‌లో తేలు పడిన బిర్యాని తిని అనారోగ్యానికి గురై చనిపోయారంటూ అంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. పట్టణంలో ఉన్న హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసి చర్యలు చేపట్టాలనిప్రజలు కోరుతున్నారు. ఒక పక్క రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ప్రజలు చనిపోతుంటే అమలాపురంలో కుళ్ళిన ఆహారం పెట్టి జనాలను చంపేయాలని చూస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. నిరక్ష ్యంల వహిస్తున్న హోటల్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు సంబందిత హోటల్ పై మెరుపు దాడులు చేశారు.ఫుడ్ కోర్ట్ హోటల్‌పై అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తనిఖీలు చేపట్టారు. కుళ్లిపోయి పాచిపోయి చికెన్ దమ్ బిర్యాని పెట్టారంటూ కస్టమర్స్ మండి పడ్డారు.

నిల్వ ఉంచిన చికెన్, పాడైపోయిన ఆయిల్‌ను పట్టుకుని 10వేల రూపాయలు ఫైన్ కమీషనర్ విధించారు. నాలుగు రోజుల్లో మార్పులు చేసుకోకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.అమలాపురం పట్టణంలో ఉన్న అన్ని హోటల్స్‌పై నిరంతరం తనిఖీలు చేయాలని కోరుతున్న పట్టణ ప్రజలు.

## లోకేష్ అన్న అండ ఉండగా భయం లేదిక పునర్విక

### రూ.6 కోట్లు సమిష్టి సాయం ప్రకటించిన మంత్రి నారా లోకేష్

మంగళగిరి, గుంటూరు జిల్లా, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు వెంటనే గుర్తొచ్చే పేరు నారా లోకేష్. ఆ పేరు ఒక అభయం, అభయం లభిస్తే ఏ భయం ఉండదు. గత కొన్ని రోజులుగా చిన్నారి పునర్విక ఆరోగ్యం కోసం సోషల్ మీడియాలో లక్షలాది మంది ఒక మానవతా సైన్యంగా ఏర్పడి నిధులు సమకూరుస్తున్నారు. పోస్టుల ద్వారా పునర్విక కుటుంబానికి నైతిక మద్దతు తెలుపుతున్నారు. SMA టైప్1 అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక ఎంతో ధైర్యంగా ఈ వ్యాధితో పోరాడుతోంది. చిన్నారిని రక్షి ంచుకునేందుకు రూ.16 కోట్ల విలువ చేసే ఇంజక్షన్ మాత్రమే. రూ.10 కోట్లు విరాళాలు సేకరించింది. కావాల్సిన రూ. 6 కోట్లు మంత్రి నారా లోకేష్ సమకూరుస్తామని ప్రకటించారు. పాప ఆరోగ్యం కోసం విరాళాలు ఇచ్చినవారు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన వారందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పునర్విక తల్లిదండ్రులకు తనవంతు సహాయం రూ.6 కోట్లు అందజేసి, చిన్నారి పరిపూర్ణ ఆరోగ్యవంతురాలు అయ్యేందుకు జరిగే చికిత్సకు సహకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.


రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ముతో శ్రీకాళహస్తి కలంకారి కళాకారులు

## రాష్ట్రపతిభవన్‌లో శ్రీకాళహస్తి కళాఖండాలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కలంకారి కళాఖండాలను న్యూఢిల్లిలోని రాష్ట్రపతి భవనంలో కొత్త కళాకాంతులను అందిస్తున్నాయి. ఇక్కడ గతంలో ఉన్న కొన్ని పాత కళాఖండాలను తొలగించి కలంకారి కళాఖండాలతో కొత్త అందాలను, ఆకర్షణగా నిలిచాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నుంచి 21 మంది కళాకారులు ఆవార్డు గ్రహీతలు అయిన శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో రాష్ట్రపతి భవన్‌లో కలంకారి కళకు ప్రాధాన్యత ఇవ్వటానికి రాష్ట్రపతి అవకాశం కల్పించారు. గతంలో ఇక్కడ ఉన్న పాత చిత్రాలను తొలగించి ఖాళీ స్థలంలో కలంకారి కళాఖండాలతో ముస్తాబు చేసారు. కళాకారుల్లో మహిళలు ఎక్కువ మంది ఉన్నారు. ఇక్కడ కల్పవృక్షం, ఐరావతం, అశ్విని దేవతలు, గౌతమి పుత్ర శాత కర్ణి, గంగా, యమునాతోపాటు పలు జలపాతాలను రూపొందించారు. అలాగే శుక మహర్షి, నరసింహా మూర్తి, కామధేను, వృషభం, హస్త ముద్రికలు, గరుడ వాహనం, వాయిద్యాల కళాఖండాలను రూపొందించారు. ఈ సందర్భంగా కళాకారులతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫోటో దిగారు.

### కొత్త టెక్నాలజీతో ...


రాష్ట్రపతి భవనం నిర్మించినపుడు కొన్ని చిత్రాలను ఏర్పాటు చేసారు. వాటి జీవిత కాలం పూర్తి అయ్యిందని అయితే వాటిని తొలగించి కొత్త వాటిని రూపొందిస్తున్నట్లు శ్రీనివాసులురెడ్డి వివరించారు. తాము న్యూఢిల్లికి ఈ నెల 16వ తేదిన వచ్చామని, పది రోజుల సమయంలో పనిపూర్తి చేయాలని సూచించారని అయితే ఢిల్లికి వచ్చిన తరువాత కలంకారితో పాటు ఫైన్ ఆర్ట్స్ సంలీనం చేసి లిఖించాలన్నారు. దాంతో కొంత ఆలస్యం అవుతుందని వివరించారు. మరో పది రోజులు సమయం పడుతుందన్నారు. నిర్వాహకులు ఇక్కడ కళాకారులకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. ఎవరికైనా ఆరోగ్యపరంగా ఇబ్బంది అయితే పంపేస్తామని చెప్పారని వివరించారు.

## సూపరింటెండెంట్ సస్పెండ్ అవాస్తవం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సత్య నారాయణను ప్రభుత్వం సస్పెండ్ చేసిందంటూ కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని ప్రభుత్వ వైద్యశాల సుపరింటెండెంట్ వి సత్యనారాయణ తెలిపారు. డా. జి. రాజశేఖర్ కెనడి, ప్రొఫెసర్ ఆఫ్ న్యూరో సర్జరీ, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, రాజమహేంద్రవరం పరిపాలనా కారణాల రీత్యా ప్రత్యామ్నాయ ఏర్పాటుగా రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్, మెడికల్ అండ్ హెల్త్ జి.రఘునందన్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

## శివయ్యకు గ్రహణ కాలాభిషేకం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరునికి మార్చి 3న మధ్యాహ్నం గ్రహణ కాలాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ డి. బాపిరెడ్డి వివరించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజాది కార్యక్రమాలు భిన్నంగా ఉంటాయన్నారు. మార్చిలో పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా స్వామి వారికి శాంతి అబిషేకాలు నిర్వహిస్తామన్నారు. వచ్చే గ్రహణం కేతు గ్రస్త గ్రహణం, రాహుకేతువులతో పాటు తొమ్మిది రాసులు, 27 నక్షత్రాలు వాయులింగేశ్వరునిలో మిళితం చేసుకున్నారని కాబట్టి గ్రహణ మధ్యకాలంలో స్వామి అమ్మవార్లకు శాంతి అభిషేకాలు నిర్వహించుటకు వేదపండితులు, అర్చకులు సూచించినట్లు ఇఓ వివరించారు. గ్రహణ స్పర్శ కాలం మధ్యాహ్నం 3.20గంటలకని, గ్రహణ మధ్యకాలం సాయంత్రం 5.03గంటలకని, మోక్షకాలం సాయంత్రం 5.47గంటలని వివరించారు. గ్రహణం మధ్యకాలం సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు జరిపి శాంతింపజేస్తామన్నారు.


స్వామి వారి నిజరూప దర్శనం


రాజమండ్రి పుష్కర్ ఘాట్

## గోదావరి పుష్కరాలకు ముందస్తుగా రైల్వే పనులు

### రాజమండ్రి, కొవ్వూరు రైల్వే స్టేషన్లలో 28.27 కోట్లుకు టెండర్లు

రాజంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే సంవత్స రం గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టారు. దీనికి ముందస్తుగా రైల్వే శాఖ పుష్కరాలకు ప్రయాణికుల అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రణాళికలు రూపొందించింది. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న పుష్కరాలకు రైల్వే అధికారులు రూ.28.87 కోట్లతో పనులు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీచేసింది. విజయవాడ-రాజమండ్రి రైల్వే సెక్షన్ ఇంజనీరింగ్ అధికారులు టెండర్లు పిలిచారు. మార్చి 20న టెండర్లకు చివరి గడువుగా నిర్ణయించారు. కొవ్వూరు, గోదావరి, రాజమండ్రి రైల్వే స్టేషన్లలో వివిధ ప్లాట్‌ఫారాలలో ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు నిధులను కేటాయించారు. ప్రధానంగా అదనపు బుకింగ్ కౌంటర్లు, టాయిలెట్లు, తాగునీరు, స్టేషన్లో యార్డుల అభివృద్ధి, శాశ్వత, తాత్కాలిక ప్రాతిపదికన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు పనులు చేపడతారు. ఈ పనులన్నీ 2027 ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్లాన్ సిద్ధం చేశారు.

## కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకోండి


### అధికారులకు సూచించిన ఎంపీ గురుమూర్తి


ఎంపీ మద్దిల గురుమూర్తి

వెంకటగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీ పాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా కల్తీ పాలు లేదా కల్తీ ఆహార పదార్థాల విక్రయం జరుగుతుందనే అనుమానం ఉన్న ప్రాంతాల్లో వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాల సేకరణ కేంద్రాలు, డెయిరీలు, హోటళ్లు, స్వీట్లు తయారు చేసే దుకాణాలు, టీ స్టాళ్ల వంటి ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నమూనాలు సేకరించాలని సూచించారు. ల్యాబ్ పరీక్షల ద్వారా పాల నాణ్యతను నిర్ధారించి, కల్తీ అయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టొద్దని కోరారు. అదేవిధంగా, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌కి లేఖ రాశారు. కల్తీ ఆహార తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. అవసరమైతే టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేయాలని అభిప్రాయపడ్డారు. ఒకటికి మించి నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసే చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. ప్రజారోగ్యం దృష్ట్యా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ లేఖలో ఎంపీ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు



చేజర్ల ఫిబ్రవరి (నెల్లూరు), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: చేజర్ల మండలం ఆదూరుపల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జయరాముడు(50) మృతి చెందాడు. మరో వ్యక్తి వరప్రసాద్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని వైద్యశాలకు తరలించారు. వీరు కడపజిల్లా జమ్మలమడుగు మండలం గండికోటపల్లి గ్రామ వాసులుగా భావిస్తున్నారు. చేజర్ల మండలంలో పలు గ్రామాలలో రైతులు దగ్గర నిమ్మ చెట్లు లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. తమ సొంత గ్రామానికి వెళుతున్న సమయంలో వాహనం ఎదురుగా ఉన్న చెట్టును ఢీకొనడంతో జయరాముడు అక్కడికక్కడే మృతి చెందాడు. చేజర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న లేఔట్లలో రూ.7 వేల కోట్ల కుంభకోణం

### - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్




విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పేదలకు ఇళ్లస్థలాల పేరుతో వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన జగనన్న లేఔట్లలో రూ.7వేల కోట్ల కుంభకోణం జరిగిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. నాటి అధికారపార్టీ నేతల ప్రజల నుంచి తక్కువ ధరకు భూములు లాక్కొని, అంతకు రెండు, మూడు రెట్లు ఎక్కువ ధరకు ప్రభుత్వానికి విక్రయించారని తెలిపారు. జగనన్న లేఔట్ల ఏర్పాటుకు రూ.10,414 కోట్లు కేటాయించగా, అందులో సగానికి పైగా నిధులు దుర్వినియోగమైనట్లు మంత్రి స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల మంజూరులో అవకతవకలు జరిగాయా అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం 31,35,320 మందికి స్థలాలు ఇచ్చారు. వారిలో 15 లక్షల మందే అర్హులు. మిగిలిన 7 లక్షలకుపైగా స్థలాలు వైకాపా నేతల బంధువులకు కట్టబెట్టారు. అధికారుల కమిటీ పరిశీలించి, ఇప్పటికే 43,948 మందిని అనర్హులుగా గుర్తించింది. మరో 1.11 లక్షల పట్టాలు పరిశీలనలో ఉన్నాయి. అనర్హులకు కేటాయించిన స్థలాలు రద్దుచేస్తాం అని సత్యప్రసాద్ తెలిపారు. పేదలకు ఆవాసం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలన్నది ప్రణాళిక, పట్టణాల్లో స్థలాల కొరత ఉన్నందున టిడ్కో, పట్టణ స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా ఇల్లు నిర్మించాలని నిర్ణయించాం. స్థలాల కోసం ప్రజల నుంచి 4 లక్షలకుపైగా దరఖాస్తులొచ్చాయి. 1.03 లక్షల మందిని అర్హులుగా గుర్తించాం. 1.41 లక్షల దరఖాస్తులు తిరస్కరించాం. మరో 1.56 లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి అని మంత్రి వివరించారు.

## అరకిలో బంగారం అపహరణ!

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పట్టపగలే భారీ చోరీ చోటుచేసుకుంది. చిలకలపూడి సర్కార్‌తోట ప్రాంతంలో ఓ ఉపాధ్యాయురాలి ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది. గుడ్లవల్లేరు మండలం కౌతరం ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మార్గరెట్ బుధవారం ఉదయం తన ఇంటికి తాళాలు వేసుకొని పాఠశాలకు వెళ్లారు. రంజాన్ మాసం కావడంతో పాఠశాలకు మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో ఆమె ఇంటికి వచ్చారు. తలుపులు పగలగొట్టి ఉండటంతో ఇంట్లో చోరీ జరిగిందని నిర్ధారించుకుని చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు క్లూస్ టీంతో ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దాదాపు 50 తులాల బంగారం, రూ.1,40,000 నగదు చోరీ జరిగినట్లు బాధితురాలు తెలిపారు.

## తిరుమలలో కాలుష్య నియంత్రణ దిశగా రవాణా వ్యవస్థ

- డిజిటల్ డిస్‌ప్లే బోర్డులతో ఉచిత బస్సు సేవలకు కొత్త ఊపు






తిరుమల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు కొండపై ఒకచోటి నుండి మరోచోటుకు ఉచితంగా ప్రయాణించేం దుకు వీలు కల్పించిన విద్యుత్ బస్సుల (ధర్మ రథాలు) సేవలు కాలుష్య నియంత్రణ దిశగా అమలవుతున్నాయి. ప్రధానంగా తిరుమలలో వాహన రద్దీని తగ్గించి కాలుష్య నియంత్రణ దిశగా పటిష్టమైన ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించేందుకు వీలుకలిగింది. తిరుమలలో భక్తులకు సౌకర్యవంతమైన, పర్యావరణ హితమై న రవాణా సౌకర్యం అందించాలనే లక్ష ్యంతో టిటిడి ఈ విధానాన్ని మరింత విస్తృతంగా అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోంది. భక్తుల కోసం రాత్రి సమయాల్లో కూడా అదనంగా 20 ట్రిప్పులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రాత్రి 9 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ఈ విద్యుత్ బస్సులు (ధర్మరథాలు) 60 ట్రిప్పులు తిరుగుతుండగా భక్తుల సౌకర్యార్థం అదనంగా మరో 20 ట్రిప్పులను పెంచనున్నారు. అలాగే రాబోయే రోజుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనంగా మరిన్ని విద్యుత్‌తో నడిచే బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలోచనలో ఉన్నారు. బస్టాప్‌లలో డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుతో ఉచిత బస్సు సేవలకు మరింత కొత్త ఊపు వచ్చింది. ప్రతిరోజూ తిరుమల మొత్తం 60 వేల మంది భక్తులు ఉచిత బస్సుల్లో ప్రయాణిసున్నారు. ఇంధన వినియోగం తగ్గడంతో పర్యావ రణ పరిరక్షణకు తోడ్పాటుని స్తోంది. బస్సులు వచ్చే సమయాన్ని భక్తులు ముందుగానే తెలుసుకు నేలా డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వేచిచూసే సమయం తగ్గి, ఉచిత రవాణా సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు.

ప్రస్తుతం తిరుమలలో మొత్తం 12 ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులు శ్రీవారి సేవలో ఉన్నాయి. రోజుకు సగటున 300 ట్రిప్పులు నిర్వహిస్తూ, ఒక్కో ట్రిప్పు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలిచింది. తగ్గిన ప్రైవేట్ ట్యాక్సీల ప్రయాణం, పెరిగిన ప్రజా రవాణా వినియోగం పేరుతో యాత్రికులకు మెరుగైన సేవలందిస్తున్నాయి.

హైదరాబాద్‌కు చెందిన బి.ఎస్. టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డిజిటల్ బోర్డులను విరాళంగా అందించింది. ఒలెక్ట్రా గ్రీన్ టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోం ది. ఈ విధానం అమలు చేసినప్పటి నుండి బస్టాఫ్ వద్దకు వచ్చిన భక్తులకు బస్సు వచ్చే సమయం ప్రత్యక్షంగా తెలియడం, పదినిమి షాలలోపే బస్సులు రావడంతో భక్తులు ఉచిత బస్సు సేవలను విరివిగా వినియోగిం చుకుంటున్నారు. భక్తుల సౌకర్యార్థం అందుబాటు లోకి తీసుకొచ్చిన ఈ సౌకర్యం ఎంతో ఉపయోగ కరంగా ఉందని శ్రీవారి భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## నేడు జగన్ నెల్లూరు రాక

### ప్రైవేట్ కార్యక్రమానికి హాజరు.. ఘన స్వాగతం పలుకుదాం: కాకాణి

నెల్లూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: నేడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి నెల్లూరుకి రానున్న సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం, కనుపర్తిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో, ఏర్పాటు చేసిన స్వాగత సన్నాహాలను నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్‌రెడ్డితో కలిసి హెలిపాడ్, ఇతర ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. వైఎస్ఆర్ సీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరుస్తున్నాయి. జగన్ నేడు నెల్లూరులో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. ఈ పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ఆయనను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తారని నెల్లూరులో పండగ వాతావరణం నెలకొంటుదని కాకాణి వివరించారు.

## ఏఐతో భూగర్భ జలాల అంచనాలు

### సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సభ్యులు ఎన్. వరదరాజ్

సచివాలయం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భూగర్భజల వనరుల అంచనా, సమర్థనిర్వహణ, వినియోగానికి కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాంకేతిక పద్ధతులను విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు (సిజిడబ్ల్యూబి) సభ్యులు ఎన్. వరదరాజ్ అన్నారు. కేంద్రప్రభుత్వంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూగర్భ జలాల రంగంలో అద్భుతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సీజిడబ్ల్యూబి ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ హోటల్లో రాష్ట్రానికి చెందిన భూగర్భ జలాల డేటా, అక్విఫర్ (జలధార పొరలు) మ్యాపింగ్ ఫలితాల ప్రచారంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. దీనిలో 150 మందికి పైగా జిల్లా, రాష్ట్రస్థాయి సమన్వయ శాఖాధికారులు, భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్- 2025, నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ అండ్ మేనేజ్‌మెంట్ నివేదికలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సభ్యులు (ఇంజనీరింగ్) ఎన్. వరదరాజ్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, వర్షపాతంలో లోపాలు, అధిక వినియోగం కారణాలతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో శాస్త్రీయ ఆధారిత డేటా సేకరణ, విశ్లేషణ అవసరమన్నారు. ఏఐ ఆధారిత నమూనాల ద్వారా భూగర్భ జలాలల నిల్వలు, రీచార్జ్ సామర్థ్యం, వినియోగ ధోరణులు తదితర అంశాలను ముందస్తుగా ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చన్నారు. "ఇన్- గ్రెస్" సాఫ్ట్‌వేర్ వినియోగం ద్వారా భూగర్భ జల వనరుల నిర్వహణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ధర్మవరం మెగా క్లస్టర్‌తో 22 వేల మంది మహిళలకు ఉపాధి

### రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

విజయవాడ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ధర్మరంలో రూ.38.03 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్లస్టర్ ఏర్పాటుతో 22 వేల మంది మహిళలకు లబ్ది కలగనుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. అనంతపురం నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి, స్థానిక మహిళలకు ఉపాధి కల్పను కృషి చేస్తామని వెల్లడించారు. ఏపీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత పైవిధంగా స్పందించారు. ధర్మరంలో రూ.38.03 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మెగా క్లస్టర్ ఏర్పాటుతో స్వల్పకాలంలో ఏడు వేల మందికి, దీర్ఘ కాలంలో 15 వేల మందికి.. ఇలా 22 వేల మంది మహిళలకు ఉపాధి కలుగనుందన్నారు. ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌తో శ్రీసత్యసాయి, అనంతపురం మహిళలకు ఎంతో లబ్ధి కలుగనుందన్నారు. ఇటీవల నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అందించనున్నామని, దీనిలో భాగంతో అనంతపురంలో సర్వే నిర్వహించామని తెలిపారు. రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. దీనిలో భాగంగా అనంతపురం నియోజక వర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి, ఆ నియోజక వర్గ మహిళలకు అండగా నిలుస్తామని మంత్రి సవిత తెలిపారు.

**యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్యానికి భరోసా**

యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్.హెచ్.డి)లో భాగంగా మంగళగిరిలో రూ.22.35 కోట్లు, పిఠాపురంలో రూ.12 కోట్లతో చేనేతలకు లబ్ది కలిగేలా ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతున్నామన్నారు. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నామన్నారు.


సచివాలయంలో ఏర్పాటు చేసిన స్టాళ్ళలో మహిళా నేతలు

## చేనేతకు "అసెంబ్లీ" ఆదరణ

సచివాలయం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: చేనేత వస్త్రాల అమ్మకాల పెంపుదలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతమవుతున్నాయి. ఎపి బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్ళకు విశేష స్పందన లభిస్తుంది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రభుత్వ విప్‌లు చేనేత వస్త్రాల కొనుగోలుకు ముందుకొస్తున్నారు. ఈనెల 20న చేనేత స్టాళ్ళను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు చెందిన ప్రఖ్యాతిగాంచిన చేనేత ఉత్పత్తులను ఆ స్టాళ్ళల్లో అమ్మకానికి పెట్టారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్టాళ్ళను సందర్శిస్తూ, తోటి నాయకులతో చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేయిస్తున్నారు. మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ప్రశాంతిరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు చేనేత స్టాళ్ళను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ స్టాళ్ళకు స్పందన రావడంపై ఆయా జిల్లాల నేతన్నలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## ప్రో లీగ్ హోబర్ట్ లెగ్‌లో..
# భారత్ విజయం

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26 హోబర్ట్ లెగ్ నుండి భారత్ ఆస్ట్రేలియాపై 3-1 షూటౌట్ విజయం సాధించింది. చివరి క్వార్టర్‌లో కెప్టెన్ జెరెమీ హేవార్డ్ 49వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచాడు. భారత్‌కు చెందిన శిలానంద్ లక్రా రెండు నిమిషాల తర్వాత సమం చేశాడు. బుధవారం జరిగిన ఈ పోటీలో భారత్ యువ గోల్ కీపర్ మోహిత్ హున్నెనహళ్లి శశికుమార్ ఆరంభంలో గోల్స్ సేవ్ చేసి ఆతిథ్య జట్టును ఆదుకున్నాడు.



పెనాల్టీ కార్నర్లు మరియు సర్కిల్ ఎంట్రీల ద్వారా భారత్ అవకాశాలను సృష్టించింది. కానీ అమన్‌దీప్ లక్రా, అభిషేక్ చేసిన ప్రయత్నాలు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. షూటౌట్ విజయంలో శశికుమార్ యాంకర్. రెండవ, మూడవ క్వార్టర్లలో రెండు జట్లు అవకాశాలను మార్పిడి చేసుకున్నాయి. మన్మీత్ సింగ్, అరైజీత్ సింగ్ హుండాల్ ద్వారా భారత్ ఆస్ట్రేలియాను ఎదుర్కొంది. ఈ దశలో శశికుమార్ ప్రత్యేకంగా నిలిచి గోల్‌లైన్ స్టాప్, మూడవ క్వార్టర్ చివరిలో వరుస సేవ్‌లు వంటి కీలక జోక్యాలను చేశాడు. 51వ నిమిషంలో లక్రా గోల్ చేసిన తర్వాత, భారత్ చివరి దశలో అనేక పెనాల్టీ కార్నర్‌లను సంపాదించింది. అయితే, ఇరు జట్లు ప్రతిష్టంభనను ఛేదించలేకపోయాయి. దీంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. వన్‌ఆన్‌వన్ డిసైడర్‌లో, శీలానంద్ లక్రా, మణీందర్ సింగ్ మరియు విష్ణుకాంత్ సింగ్ భారత్ తరపున తమ ప్రయత్నాలను గోల్‌గా మార్చారు. ఆ తర్వాత శశికుమార్ మూడు సందర్భాలలో ఆస్ట్రేలియాను దెబ్బతీసి గోల్‌గా మార్చి 3-1తో షూటౌట్ విజయాన్ని సాధించాడు.

# రంజీ ట్రోఫీ ఫైనల్ ముగిసిన రెండో రోజు ఆట
## జమ్మూ 527తో భారీ స్కోర్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటకజమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు బుధవారం ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్, రెండో రోజు మరో నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు



హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57), అబిద్ ముస్తాక్(20) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్ స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలొక వికెట్ పడగొట్టారు.

ఆట



టి20 ర్యాంకింగ్స్‌లో..
1
నం.1 అభిషేక్

బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి అగ్రస్థానం

**న్యూఢిల్లీ:** ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా సత్తా చాటింది. ఓపెనర్ అభిషేక్ శర్మ నెంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టాప్ ఐదు స్థానాల్లోకి ప్రవేశించాడు. టీ20 ప్రపంచ కప్ ఆరంభం ఉన్నప్పటికీ, బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అభిషేక్ దాన్ని తిరిగి నిలుపుకున్నాడు. బుధవారం విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ కంటే అతను 62 పాయింట్ల ఆధిక్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 2 స్థానాలు ఎగబాకి 3 స్థానానికి చేరుకుని కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించాడు. బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో కిషన్ 3 స్థానాలు ఎగబాకి ఐదవ స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆల్ రౌండర్ల జాబితాలో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా తన జట్టును సూపర్ ఎయిట్స్‌లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన తర్వాత నంబర్ 1 స్థానాన్ని తిరిగి పొందాడు. టీమిండియాకు చెందిన శివమ్ దుబే కూడా సత్తా చూపి 7వ స్థానానికి చేరుకోగా, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మొహమ్మద్ నబీ 8వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అదే సమయంలో, యుఎఇపై మూడు వికెట్లు పడగొట్టడం మరియు భారత్‌పై 2/12 గణాంకాలు వంటి అద్భుతమైన ప్రదర్శనలతో ప్రోటీస్ పేసర్ కార్బిన్ బాష్ 21 స్థానాలు ఎగబాకి మూడవ స్థానానికి చేరుకోగా, భారత బౌలర్ జస్ప్రీత్ బుమ్రా (ఎనిమిదవ) చెప్పుకోదగ్గ పురోగతి సాధించారు.

## సింగపూర్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు
# మానవ్-మనుష్, దియా-షా జోడీ

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి సింగపూర్ స్మాష్-2026లో ఆరో సీడ్ భారత పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్-మనుష్ షా జోడీ, మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుని తమ స్థానాలను బుక్ చేసుకున్నారు. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో మానవ్-మనుష్ ద్వయం 16వ రౌండ్‌లో బ్రెజిల్‌కు చెందిన గిల్హెర్మ్ థియోడోరో-లియోనార్డో ఇజుకా జంటను 11-7, 11-5, 11-9 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఈ



భారత జంటకు పోటీలో మొదటి రౌండ్ బై లభించింది. సెమీఫైనల్స్ లో స్థానం కోసం వారు ఇప్పుడు బెల్జియంకు చెందిన మార్టిన్ అల్లెగ్రో-అడ్రియన్ రాసెన్‌ఫోస్సే జోడీతో తలపడనుంది. కాగా మరో మ్యాచ్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా కూడా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. టోర్నమెంట్‌లో మొదటి రౌండ్ బై పొందిన తర్వాత, ఆరో సీడ్ అయిన చిటాలే మరియు షా, సింగపూర్ వైల్డ్‌కార్డ్ ఎంట్రీలు పాంగ్ కోయెన్ మరియు జెంగ్ జియాన్‌లను 11-8, 11-4, 11-5 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించారు. ఇంతలో, ఆకాష్ పాల్ మరియు అతని ఆస్ట్రేలియా భాగస్వామి మిన్హ్యుంగ్ జీ మిక్స్‌డ్ డబుల్స్ ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌లో 0-3 తేడాతో ఓడిపోయారు. మహిళల డబుల్స్ ప్రీక్వార్టర్స్‌లో చిటాలే-యశస్విని ఘోర్పడే కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. నాల్గవ సీడ్ జోడీ మియు నాగసాకి-షిన్ యుబిన్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయారు. కాగా, మానికా బాత్రా మరియు శ్రీజ అకుల ముగ్గురూ తమ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో ఓడిపోయారు.

# దక్షిణాఫ్రికా దెబ్బకు ఆత్మరక్షణలో భారత్
## తుది జట్టులో భారీ మార్పులు



**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన భారీ ఓటమి టీమిండియాను ఆత్మరక్షణలో పడేసింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో ఓడిపోవడం వల్ల భారత్ సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో జట్టు ప్రదర్శనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో టాపార్డర్ వైఫల్యం, లెఫ్టార్మ్ బ్యాటర్లు ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో తడబడటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యల పరిష్కారానికి తుది జట్టులో భారీ మార్పులు చేయాలని బిసిసిఐ ఆలోచన చేస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకున్న కొన్ని ఎంపికలపై ఇప్పటికే విమర్శలు వస్తున్న తరుణంలో, జింబాబ్వేపై గెలవడమే కాకుండా సెమీస్ రేసులో నిలవాలంటే టీమిండియా వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది. ప్రస్తుత టోర్నీలో యువ ఆటగాళ్లు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. తిలక్ వర్మ స్థానంలో అనుభవజ్ఞుడైన సంజూ శాంసన్‌ను తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ సంజూను జట్టులోకి తీసుకుంటే, అతడిని నేరుగా నంబర్ 3 స్థానంలో ఆడించాలని, అది కుదరని పక్షంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకుని మూడో స్థానంలో రావాలనే దిశగా చర్చలు జరుగుతున్నాయి. రైట్ హ్యాండ్ బ్యాటర్ అయిన సంజూ రాకతో జట్టులో వైవిధ్యం పెరుగుతుందని అంచనా వేస్తోంది. అలాగే భారత్ తన తర్వాతి మ్యాచ్‌ను జింబాబ్వేతో చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఆడనుంది. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలిస్తుంది. భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం ప్రత్యర్థి ఆఫ్ స్పిన్నర్లకు వరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ శాంసన్ జట్టులోకి రావడం భారత్‌కు ఎంతో మేలు చేసే అవకాశం ఉన్నాయి. పైగా చెన్నైలో శాంసన్‌కు ఉన్న రికార్డు కూడా అతనికి మద్దతుగా నిలుస్తోంది. ఇక బౌలింగ్ విభాగంలోనూ మార్పుల అవసరం బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ విభాగంలోనూ వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తిరిగి జట్టులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అక్షర్ గతంలో క్లిష్ట సమయాల్లో అటు బంతితో, ఇటు బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడు.



# డాలర్ వర్సెస్ రూపాయి 90.96

**ముంబయి, ఫిబ్రవరి 25:** డాలరుతోరూపాయి మారకం విలువలు మరికొంత క్షీణించాయి. బుధవారం ఇంటర్‌బ్యాంకింగ్ ఫోరెక్స్ ట్రేడింగ్ కౌంటర్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 90.96గా చెలామణి అయింది. విదేశీ ఫండ్స్ ఎక్కువ విత్‌డ్రా కావడం, ముడిచమురుధరల పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయడం వల్లనే రూపాయి మరింత క్షీణించి డాలర్ డిమాండ్‌పెరిగిందని ఫోరెక్స్ ట్రేడర్లు చెపుతున్నారు. అయితే దేశీయ ఈక్విటీ మార్కెట్లు కొంతమేర సానుకూలంగా మారడంతోరూపాయా క్షీణతను స్వల్పస్థాయిలోనే కట్టడిచేసారు. తొలుత రూపాయి 90.94 వద్దట్రేడింగ్‌ప్రారంభించింది. చివరకు ట్రేడింగ్‌ముగిసే సమయానికి 90.96గా స్థిరపడింది. ముందురోజుకంటే ఒక పైసా క్షీణించింది. మంగళవారం రూపాయి మారకం విలువలు ఆరుపైసలు క్షీణించి డాలరుకు 90.95గా కొనసాగాయి. ఇక అమెరికా ఇరాన్‌లమధ్య నెలకొంటున్న భౌగోళిక ఉద్రిక్తతలుకూడా కొంత కరెన్సీ చెలామణిలో ప్రభావితం అవుతాయి. అలాగే ప్రస్తుత ట్రేడ్ సుంకాల అనిశ్చితి కూడా కొంత తోడయింది. డాలర్‌సూచీలో ఆరుకరెన్సీలపరంగా పటిష్టపడింది. 97.79గా కొనసాగింది. రూపాయి క్షీణత కట్టడికి ఆర్బీఐ జోక్యంతో కొంతమేర నిలిచింది. ఆర్బీఐ డాలర్లకొనుగోళ్ల కౌంటర్‌ను ప్రారంభించడంతో రూపాయి 90.70 వరకూ వెళుతుందని కరెన్సీ నిపుణులు చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్లు తక్కువ మొత్తం అంటే 102.53 కోట్లు మాత్రమే పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు.

వాణిజ్యం

# అనిల్ అంబానీ ఇల్లు ఇడి జప్తు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అడాగ్ పారిశ్రామికవేత్త అనిల్ అంబాని ముంబయి నివాసం అబోడ్‌ను జప్తుచేసినట్లు ప్రకటించారు. ఈ ఇంటి విలువలు రూ.3716 కోట్లుగా ఉంటాయని ఈడీ అంచనావేసింది. రూ.15వేల కోట్ల విలువైన ఆస్తులు ఇప్పటివరకూ అనిల్ అంబాని గ్రూప్ కంపెనీలనుంచి అటాచ్‌చేసినట్లు ఈడీ తేల్చింది. సుప్రీంకోర్టు ఈనెలలోనే ఈడీని దర్యాప్తుచేయాలని ఆదేశించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, మాతృసంస్థలు రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబాని కంపెనీలపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఆదేశించింది. అంబాని కౌన్సెల్‌ముకుల్ రోహత్గి ఇచ్చిన హామీని పరిగణనలోనికి తీసుకుని ఈ దర్యాప్తునకు ఆదేశించింది. అనిల్ అంబాని దేశం వీడి వెళ్లరని, తన క్లయింట్ దర్యాప్తును ప్రభావితంచేసే విధంగా ఎలాంటి ఒత్తిళ్లు తీసుకురార నిరోహత్గి సుప్రీం బెంచ్‌కు హామీ ఇచ్చినసంగతి తెలిసిందే. అలాగే దర్యాప్తులో భాగంగా బ్యాంకు అధికారుల ప్రమేయం ఎంతమేర ఉందనే అంశంపైనా దర్యాప్తుచేయాలని సిబిఐని



అదేశించింది. ఈ కేంద్ర ఏజెన్సీల దర్యాప్తులు ఇప్పటివరకూ మందగమనంతోనే నడిచాయని పూర్తిస్థాయి సమగ్ర విచారణ వేగవంతంచేయాలని ఆదేశించింది. సిబిఐ, ఈడీలు ఎప్పటికప్పుడు తమ దర్యాప్తు ప్రగతిని కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. సిబిఐ ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు విచారణ ప్రారంభించింది. ఆర్‌కామ్, అనిల్ అంబానిలపై ఈ దర్యాప్తుజరిగింది. మోసం, కుట్ర, అవినీతి అంశాలపై విచారణజరుగుతోంది. మొత్తం రూ.40వేలకోట్ల రూపాయలమేరకు భారతీయ, విదేశీ బ్యాంకులనుంచి 2010నుంచి 2012మధ్యకాలంలో రుణాలు తీసుకున్నారని వీటిలో ఐదు ఖాతాలు ఇప్పటికే మోసపూరితమైనవని ఆ బ్యాంకులు వెల్లడించినట్లు నివేదికల్లో ఉన్నాయి. మొదట ఎస్‌బిఐ ఎఫ్‌ఐఆర్ నమోదుచేయాలని ఫిర్యాదుచేసింది. ఇదేతరహా ఫిర్యాదులు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా చేసాయి.




# అస్థిరత ఉన్నప్పటికీ లాభాల్లోనే మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో మూడోరోజు స్వల్ప లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ఆరంభంలో మంచి లాభాలు కనిపించినప్పటికీ ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు రోజంతా ఒడిదొడుకులకు లోనయ్యాయి. చివరికి ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 50.15 పాయింట్ల స్వల్ప లాభంతో 82,276.07 వద్ద, నిఫ్టీ 57.85 పాయింట్ల లాభంతో 25,482.50 వద్ద స్థిరపడ్డాయి. మార్కెట్లలోని అస్థిరతకు అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడమే ప్రధాన కారణమని అంచనా. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర భారం మోపింది. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్ లాంటి ఐటీ షేర్లతోపాటు టాటా స్టీల్ లాంటి మెటల్ కంపెనీల షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్‌లు నష్టాల్లోకి జారుకోకుండా నిలిచాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ అత్యధికంగా 2.23 శాతం నష్టపోయింది. ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్‌లు కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సీఎల్ టెక్ 2.8 శాతం లాభంతో టాప్ గెయినర్‌గా నిలిచింది. టాటా స్టీల్, టీసీఎస్, ఇండిగో, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు కూడా లాభాలను నమోదుచేశాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్‌లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.58 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.96 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ మెటల్ ఇండెక్స్ అత్యధికంగా రాణించగా నిఫ్టీ ఐటీ, ఫార్మా సూచీలు కూడా లాభాల్లో ముగిశాయి. అయితే నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ ఈ సెషన్‌లో అత్యధికంగా నష్టపోయింది. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.48 శాతంచొప్పున పెరిగాయి. ఎంసిఎక్స్‌లో పసిడిఫ్యూచర్స్ రూ.1,61,110గా కొనసాగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.88గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్లపరంగా చూస్తే బ్రెంట్ ముడిచమురు ఏప్రిల్‌సెటిల్‌మెంట్లకు 23 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 71 డాలర్లుగా కొనసాగింది. బిఎస్‌ఇలోమొత్తం 4370 స్టాక్స్ ట్రేడ్ అయితే 2012 స్టాక్స్ లాభాల్లో ముగిసాయి. 2191 క్షీణించగా 167 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. 52 వారాల గరిష్టంలో 114 కంపెనీలషేర్లు ఉంటే 52 వారాల కనిష్టంలో 323 కంపెనీలు నమోదయ్యాయి. బిఎస్ఇలోమొత్తం లిస్ట్ అయిన కంపెనీల టర్నోవర్ రూ.4,67,38,126.81 కోట్లుగా నమోదయింది.

# 30 గ్లోబల్ మార్కెట్లకు భారతీయ ఇన్వెస్టర్లు!
## ఎన్ఎస్ఇ-ఐఎక్స్ కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి పరిధిలోని ఎన్ఎస్ఇ అంతర్జాతీయ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ ఐఎక్స్)ద్వారా భారతీయ ఇన్వెస్టర్లకు అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులుపెట్టేందుకు ప్రోత్సహిస్తోంది. సుమారు 30 గ్లోబల్‌మార్కెట్లలో భారతీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులుపెట్టుకునేందుకు అనుమతులు ఇస్తోంది. వాటి వివరాలను కూడా వచ్చే మూడునుంచి ఆరునెలలలోపు వెల్లడిస్తామని ఎ న్ఎస్ఇ ఐక్స్ ఎండి సిఇఒ వి బాలసుబ్రహ్మణియన్ తెలిపారు. ఎన్ఎస్ఇ ఐక్స్స్ గ్లోబల్‌యాక్సెస్ ప్లాట్‌ఫామ్‌ను ఇటీవలే ప్రారంభించారు. మరిన్ని గ్లోబల్‌మార్కెట్లను అనుసంధానంచేసేందుకు చర్చలు జరుగుతున్నాయని, ప్రత్యేకించి జి7 దేశాల మార్కెట్లు చేర్చాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే యూరోప్, జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్ మార్కెట్లలో కూడా భారత్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేవిధంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా డిజిటల్‌మోడ్‌లోనే ఈ ప్రక్రియలు ఉంటాయి. ఎలాంటి డీమాట్ ఖాతాలు అవసరం లేదు. ఎక్స్ఛేంజి టిప్లస్‌వన్ సెటిల్‌మెంట్ సైకిల్‌ను అనురిస్తుందని సిఇఒ తెలిపారు. జీరో స్టాంప్ డ్యూటీ, జీరో ఎస్‌టిటి, జీరోసిజిటి వంటి రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. డాలర్‌లోనే ట్రేడింగ్ జరుగుతుందని, దీనివల్ల చెలామణి, మార్పిడిలలో రిస్కులు ఉండవని తెలిపారు. ఈ విండో 21 గంటలపాటు రెండు సెషన్లలో ఉంటుందని, ఆసియా, యూరోప్, యుఎస్ఎ మార్కెట్లలో కూడా సేవలుంటాయని తెలిపారు. ఈ లావాదేవీలన్నింటినీ అంతర్జాతీయ ఆర్థికసేవల కేంద్రాల అధారిటీ పర్యవేక్షిస్తుందని ఎన్ఎస్ఇ ఐఎక్స్ సిఇఒ వెల్లడించారు.



# జియో బ్లాక్‌రాక్ నుంచి కొత్త ఎన్ఎఫ్ఒ

**ముంబయి, ఫిబ్రవరి 25:** మూచువల్‌ఫండ్‌లలో జియోబ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక భారీక్యాప్ ఫండ్ సిద్ధం అవుతోంది. ఈ జియోబ్లాక్‌రాక్ లార్జ్ క్యాప్ ఫండ్ ఎన్ఎఫ్ఒకు తాజాగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ అనుమతించింది. ఈ పథకం పనితీరుకు కొలమానంగా బీఎస్ఈ 100 ఇండెక్స్ ఉంటుంది. ఈ ఫండ్ మేనేజర్లుగా తన్వి కచేరియా, సాహిల్ చౌదరీ వ్యవహరించనున్నారు. ఎన్ఎఫ్ఒ కోసం అప్లై చేసేందుకు కనీసం రూ. 500 లంప్ సమ్ పెట్టుబడి కావాల్సి ఉంటుంది. ఆపైన ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. ఇక సిప్ విషయంలో కూడా కనీసం రూ. 500 సిప్‌తో చేరొచ్చు. గరిష్ఠ పెట్టుబడి పరిమితి లేదు. సిప్ అయితే కనీసం 6 ఇన్‌స్టాల్‌మెంట్లు చేయాల్సి ఉంటుంది. 80 నుంచి 100 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్లలో పెట్టుబడులు పెడుతుంది. 20 శాతం వరకు లార్జ్ క్యాప్ కంపెనీలు కాని ఈక్విటీ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 20 శాతం వరకు డెట్, ఇతర మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. 10 శాతం వరకు ఇన్విట్స్‌కు కేటాయిస్తుంది. తమ ఇన్వెస్టర్ల సంఖ్య 10 లక్షల మార్కును దాటిందనిగత జనవరిలోనే జియోబ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్మెంట్ ప్రకటించింది. ఇందులో 18 శాతం వరకు ఫస్ట్ టైమ్ ఇన్వెస్టర్లే కావడం గమనార్హం. ఈ ఏఎంసీ తొలి ఎన్ఎఫ్ఒను గతేడాది జులైలో తీసుకురాగా ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించింది.

# సోలార్ దిగుమతులపై అమెరికా 125.87 % సుంకాలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత్‌నుంచి దిగుమతి అయ్యే సౌర ఉత్పత్తులు ప్యానెల్స్‌పై అమెరికా 125.87శాంసుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ ఉత్పత్తులను సహేతుకంకానీ సబ్సిడీలపై అందిస్తోందని అమెరికా వాదిస్తోంది. క్రిస్టలైన్ సిలికాన్ ఫోటోవాల్టాయిక్ సెల్స్‌పైనా విభిన్న సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇండోనేసియా, లావోస్‌నుంచి తెచ్చి అసెంబ్లింగ్ చేసినవాటిపైనా ఈ సుంకాలు వర్తిస్తాయని వెల్లడించింది. అమెరికా వాణిజ్యశాఖ ఇందుకు సంబంధించి సోలార్ ఫోటోవోల్టాయిక్‌సెల్స్‌పై సుంకాలు వేస్తామని ఇండియా, ఇండోనేసియా, లావోస్ దేశాలనుంచి వచ్చేవాటిపై ఈసుంకాలు తప్పవని ప్రకటించింది. ప్రస్తుతం విధించిన 10శాతం సుంకాలుకు సంబంధం లేదని, ఈ సుంకాలు వేరుగా ఉంటాయని ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. సోలార్ ప్యానెళ్ల దిగుమతులు అమెరికాకు 2024లో 792.6 మిలియన్ డాలర్ల విలువైనవి ఉన్నాయి. అదే 2022లో 83.86 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ విచారణలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, జులై 6వ తేదీనుంచి ఈ సుంకాలు అమలుకువసానతయని ప్రకటించింది. ఈమూడుదేశాలనుంచి వచ్చే ఉత్పత్తులపై యాంటి డంపింగ్ డ్యూటి విధింపుపైనా అమెరికా వాణిజ్యశాఖ పరిశీలనచేస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at E-30 & 31, A.K. Nagar, Industrial Estate, Nellore-524004. Ph: 2348108.Fax:2348106, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. RNI No.APTEL/2003/10109